నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,19 జూలై 2024

ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

-అధిక వర్షాల నేపథ్యంలో ఎంపీ పురందేశ్వరి సూచన

ఉమ్మడిగోదావరి జిల్లాలో సూర్యబ్యూరో : బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి గురువారం ఒక ప్రకటనలో సూచనలు చేసారు.మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసినందున అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. వర్షంలో బయట ఎక్కువగా తిరగవద్దని కోరారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె సూచించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్‌తో ఎంపీ పురందేశ్వరి మాట్లాడారు. అధిక వర్షాల వలన తలెత్తే సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.డయేరియా, వైరల్ ఫీవర్స్ ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, ఒకవేళ ఎక్కడైనా ఇబ్బందులు వస్తే వెంటనే మరమత్తులు చేయాలని ఎంపీ పురందేశ్వరి సూచించారు ఈ నెంబర్లను సంప్రదించండి అధిక వర్షాల వలన రాజమండ్రి పార్లమెంట్ నియోజక వర్గంలో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు తలెత్తిన పక్షంలో 87903-78374, 94923-85664 నెంబర్లను సంప్రదించాలని ఎంపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెల్పింది. తమ దృష్టికి తెచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ఏర్పాట్లు చేస్తామని పేర్కొంది.

వడిశలేరు పంచాయితీ కార్యదర్శికి...

కలెక్టర్ ఆదేశించినా పట్టట్లే..?

కాసులే ముఖ్యం

- వడిశలేరు పంచాయితీలో అవినీతి కంపు..!
- హెచ్చరిక బ్యానర్ పెట్టి ఫాటో దిగి వెంటనే తొలగించారు..
- 30 అడుగుల తారు రోడ్లు, సిమెంట్ డ్రెన్లు, ప్రహారీ గోడలు, ప్లాట్ల చుట్టూ గోడలు అక్రమ కట్టడాలను అలాగే వదిలేసారు
- ఇలా అయితే అక్రమాలను నిలువరించేది ఎలా ...!
- వడిశలేరులో గరికిపాటి డవలపర్స్ ఫాం ల్యాండ్ పేరుతో నాన్ లేఅవుట్ వెంచర్‌కి పంచాయితీ కార్యదర్శులు వత్తాసు..!
- జోరుగా క్రయవిక్రయాలు
- మోసపోతున్న అమాయకులు
- ఇక్కడి కార్యదర్శి సత్యనారాయణ లక్షల్లో డబ్బులు మింగి సెలవుపై అజ్ఞాతంలోకి..
- ఎవరికి అందినకాడికి దండుకుంటున్న అక్రమార్కులు
- ఇదేమిటని ప్రశ్నించిన డిపివో దాసరి రాంబాబుకి చుక్కెదురు
- జూనియర్ అసిస్టెంట్ సుబ్బారాయుడు మాయ
- కలెక్టర్ ప్రశాంతి తనిఖీలతోనే ప్రజలకు న్యాయం..!

అక్రమాలకు వక్రభాష్యం పలకడంలో వడిశలేరు పంచాయితీ కార్యదర్శులకు తిరుగులేదని మరోసారి నిరూపించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. రంగంపేట మండలం వడిశలేరు గ్రామ పంచాయితీ పరిధిలో గరికిపాటి డవలపర్స్ యాజమాన్యం గ్రీన్ విలేజ్ ఫాం ల్యాండ్ పేరుతో సుమారు 40 యకరాలకు పైగా అక్రమంగా నాన్ లేఅవుట్ వెంచర్ ను బరితెగించి వేసి , అమ్మకాలు సాగిస్తున్నారు... పచ్చని వ్యవసాయ భూములకు రెవిన్యూ అనుమతి తో భూమార్పిడి చేయకుండా, ప్రభుత్వ ఖజానాకు సొమ్ములు చెల్లించకుండా, ప్లాట్లుగా విభజించి 30 అడుగులతారు రోడ్లు, సిమెంటు డ్రెన్లు, పక్కాగా ప్రతీ ప్లాటుకు నాలుగు వైపులా చుట్టూ ప్రహారీ గోడలు నిర్మించారు.అందులో సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అరాచకంగా నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణాలకు గాని, గ్రీన్ విలేజ్ ఫాం ల్యాండ్ వెంచర్‌కి రుడా, పంచాయితీ శాఖ అనుమతులు లేవు. అయినా గరికిపాటి డవలపర్స్ మోసానికి బిగి అమాయకులకు అనుమతులు లేని ప్లాట్లను అమ్మకానికి పెట్టారు. దీనిని అడ్డుకోవాల్సిన పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ లక్షల్లో మామూళ్లు మింగి, ఈ వెంచర్‌లో ముప్పై సెంట్ల భూమిని పుచ్చుకున్నట్లు చెబుతున్నారు. సంచలన పత్రిక సూర్యలో గరికిపాటి డవలపర్స్ యాజమాన్య అక్రమాలు, మోసంపై కథనాలు ప్రచురితమైన తరువాత సదరు పంచాయితీ కార్యదర్శి సెలవు పెట్టి వెళ్ళిపోయారు. జూనియర్ అసిస్టెంట్ సుబ్బారాయుడుపై గరికపాటి డెవలపర్స్ ఒత్తిడితో తూతూమంత్రంగా వ్యవహరిస్తున్నారు...గరికిపాటి

డవలపర్స్ అక్రమాలు అవినీతి నుంచి బయటపడటానికి, తమ గ్రీన్ విలేజ్ నాన్ లేఅవుట్ వెంచర్‌ను కాపాడుకోవడానికి ప్రతీ అధికారికి లక్షల్లో లంచాలు మధ్యవర్తుల ద్వారా అందిస్తున్నట్లు తెలుస్తోంది. సూర్య పత్రిక కథనాలతో డిపివో దాసరి రాంబాబు స్పందించి పంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శి సుబ్బారాయుడుని హెచ్చరించినా ఫలితం సున్నా. తూతూమంత్రంగా సినిమా సెట్టింగ్‌లా హెచ్చరిక బ్యానర్ పెట్టి, ఫాటోలు దిగి అయిందనిపించారు. వడిశలేరు పంచాయితీ కార్యదర్శుల అవినీతి, అక్రమాలపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో

- మిగతా 2 లో..

నిబంధనలకు విరుద్ధంగానే

శ్రీ జనని ట్రాన్స్ మిల్లర్

యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే బాల కార్మికుడు సత్యసాయి(17) మృతి

బాల కార్మికులు 18 సంవత్సరాల లోపు సాధారణ పాఠశాలలో చేరి చదువుకోవాల్సిన వయసు సామర్థ్యానికి ఆటంకం కలిగించే మానసికంగా శారీరకంగా సామాజికంగా నైతికంగా హాని కలిగించే ఈ విధమైన పని ద్వారా పిల్లల శ్రమ దోపిడీ చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించాలి.. బొండెడ్ లేబర్ సిస్టం యాక్ట్ 1976 చైల్డ్ లేబర్ చట్టం 1986 యాక్ట్ 2000 బాల కార్మిక వ్యవస్థను తీవ్రంగా పరిగణించారు ఇన్ని చట్టాలు ఉన్నా సరే... బరితెగించి శ్రీ జనని రెడీ మిక్స్ ప్లాంట్ యజమాని ప్రభుత్వ శాఖల నుంచి ఏ అనుమతి తీసుకోకుండా అరాచకంగా శ్రీ జనని ట్రాన్స్ మిల్లర్ ను ఏర్పాటు చేశారు. కార్మికుల శ్రమ దోపిడీ చేయడంతో పాటు కనీస జాగ్రత్తలు వారి ప్రాణానికి విలువ ఇవ్వలేదని అన్ని శాఖల అధికారులు చెబుతున్నారు రెండు నెలల క్రితం బుర్ర సత్యసాయి అనే బాల కార్మికుని పనిలో పెట్టుకుని స్కిల్ లేబర్ చేయాల్సిన పనిని అతనికి అప్పగించి నిష్కారణంగా అతను చనిపోవడానికి యాజమాన్యం కారణంగా మారింది. కార్మిక శాఖ నుంచి లైసెన్స్ తీసుకోవడం గానీ, పర్యావరణ శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందడం గానీ కనీసం నిర్మాణానికి ప్లాన్ అప్రూవల్ తీసుకోవడం గానీ ఈ యాజమాన్యం చేయలేదు అడుగడుగునా నిర్లక్ష్యం వహించారు. కార్మిక శాఖ విచారణ నిక్పక్షపాతంగా జరిగింది.. మృతుడు సత్యసాయి చదువుకున్న స్కూలుకు వెళ్లి అతని సర్టిఫికెట్లను పరిశీలించి ఇంకా పది రోజులు మేజర్ అవ్వడానికి ఉన్నాయని కాబట్టి అతను మైనర్ గా కార్మిక శాఖ నిర్ధారణకు వచ్చింది. తీవ్ర ఒత్తుల్లో కూడా న్యాయం వైపు అడుగులు వేసిన కార్మిక శాఖసహాయ కమిషనర్ బుల్లి రాణి ని కార్మిక సంఘాలు అభినందిస్తున్నారు. అయితే దీనిపై ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవాల్సిన అవసరం ఉంది ఇటువంటివి పునరావతం కాకుండా పూర్తిస్థాయిలో బృందాలతో తనిఖీలు చేసి సరైన అనుమతులతో కర్మ గారాలు పనిచేసేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది దీనిపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన కథనం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సూర్య బ్యూరో

సామర్లకోట మండలం, కొప్పవరం గ్రామ పరిధిలో కొన్ని సంవత్సరాల క్రితం శ్రీ జనని ట్రాన్స్ మిల్లర్ పేరుతో జీవివి సుబ్బారావు ఆర్ఎంసి ప్లాంట్ ను ఏర్పాటు చేశారని చెబుతున్నారు. ఆ సమయంలో అప్పటి గూడ నుంచి ఎటువంటి నిర్మాణ అనుమతులు పొందలేదు.. ప్లాంట్ ప్రారంభించిన తర్వాత కార్మిక శాఖ నుంచి లైసెన్స్ పొందడం గానీ, పర్యావరణ శాఖ నుంచి ఎన్వోసీ తీసుకోవడం గానీ చేయలేదు. యదేచ్ఛగా కార్మికులను ఏర్పాటు చేసుకుని అడ్డగోలుగా నిర్వహణ చేశారు. మంగళవారం జరిగిన ప్రమాదం వల్ల బాల కార్మికుడు బుర్ర సత్యసాయి మిల్లర్లో పడి శరీరం నుజ్జు నుజ్జు అయ్యి అక్కడికక్కడే మృతి చెందడంతో యాజమాన్యం అరాచకం వెలుగులోకి వచ్చింది. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు నివేరపోతున్నారు. అన్ని శాఖల అధికారులు తమ తమ పరిధిలో నోటీసులు జారీ చేశారు. ఇటువంటి పునరాగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కార్మిక సంఘాలు ఘోషిస్తున్నాయి. నూతన జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ఈ సంఘటనపై వెంటనే స్పందించి తగు చర్యలు చట్ట ప్రకారం చేపట్టడంతో పాటు ఇటువంటి పునరాగం కాకుండా గట్టి చర్యలు చేపట్టి కార్మిక ప్రాణాలు సమిధలుగా మారకుండా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

- మృతుడు సత్య సాయి బాల కార్మికుడే... విచారించి, నిర్ధారించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి..
- ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు లేకుండానే అరాచకంగా ప్లాంట్ నిర్వహణ
- అన్ని శాఖల తనిఖీల్లో బయటపడిన యాజమాని జివివి సుబ్బారావు బరితెరిగింపు
- నోటీసులు జారీ చేసిన కార్మిక శాఖ, పర్యావరణ శాఖ, పంచాయతీరాజ్ శాఖ
- అనధికారిక ఆర్ఎంసి ప్లాంటు మిషన్లను యాజమాన్యం ఏర్పాటు చేసి మైనర్ కార్మికుడు చనిపోవడానికి కారణమయ్యారు...
- మైనర్‌ని కార్మికుడిగా పెట్టుకునేటప్పుడు యాజమాన్యం జాగ్రత్తలు తీసుకోలేదు...
- నైపుణ్యం గల కార్మికులు పనిచేయాల్సిన చోట... రిమోట్ ఏరియాలో బాల కార్మికుడితో పనిచేయించి యాజమాన్యం నేరానికి పాల్పడింది
- నూతన ఎస్పీ విక్రాంత్ పాటిల్ చొరవ తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నారు

ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు

ఎన్నికలపై సమీక్ష

-జూలై 20న ఓటింగు,జూలై 21 కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించాలి
-శాంతి భద్రతలు నేపథ్యంలో 144 సెక్షన్ అమలు
-ఓటు హక్కును 54 పోలింగు కేంద్రాలలో వినియోగించుకోనున్న 74,585 మంది ఓటర్లు
-జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ పి. ప్రశాంతి

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్: గురువారం ఉదయం ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలపొలింగు, కౌంటింగ్ ఏర్పాట్లు పై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రశాంతి కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించే ప్రోటోకాల్ కు అనుగుణంగా అర్బన్ బ్యాంకు ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ చేపట్టవలసిన ఉందన్నారు. నగరంలోని 48 పోలింగ్ కేంద్రాలు, ఇతర ప్రాంతాలలో ఉన్న 6 పోలింగు కేంద్రాలలో ఎన్నికలలో ఓటర్లు ఓటు హక్కు వేసేలా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకు సంబంధిత రిటర్నింగ్ అధికారి చర్యలను చేపట్టాల్సి ఉందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితా ప్రముఖంగా ప్రదర్శించాలి. ఏ ఓటరు ఏ రూం లో ఓటు వెయ్యాలో నోటీసు బోర్డు ద్వారా ప్రదర్శించడం తో మైక్ ద్వారా ఓటర్లకు దిశా నిర్దేశనం చేయాలని కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు.పోలింగ్ కేంద్రం ప్రాంగణంలోకి అనుమతించే క్రమంలో తనిఖీ చేసి, ఓటరు గుర్తింపు కార్డు పరిశీలించి లోపలకు అనుమతించాలని పోలీసులకు ఆదేశించారు. ఆపోలింగ్ మెటీరియల్ పంపిణీ ముందు రోజూ , పోలింగు రోజు, స్ట్రాంగ్ రూం వద్ద, ఓట్లు కౌంటింగ్ రోజున తగిన భద్రత ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం అర్యాపురం సహకార అర్బన్ బ్యాంకుకి 10 ఏళ్ల తర్వాత ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా అత్యంత జాగ్రత్త వ్యవహరించాలన్నారు. పోటీలో నిలిచే అభ్యర్థులు ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉందని, ఆమేరకు రెవిన్యూ డివిజనల్ అధికారి వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టాల్సి ఉందన్నారు. పోలింగు కేంద్రాలు, ప్రాంగణంలో నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. అర్బన్ బ్యాంకు సభ్యులడేటామేరకుఓటువేసేందుకు అనుమతించడం, అందుకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన అధికారిక ఫోటో గుర్తింపు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఆర్డీవో ఇతర రెవిన్యూ యంత్రాంగంఆధ్వర్యంలోప్రత్యక్షంగాపర్యవేక్షణచేపట్టాల్సి ఉందన్నారు. పోలింగు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. డిఎస్‌పి కె.విజయపాల్ వివరాలు తెలియ చేస్తూ, పోలింగు రోజున 120మందిపోలీస్‌అధికారులుసిబ్బంది పాల్గొనను న్నట్లు తెలియ చేసారు. కౌంటింగ్ కేంద్రం వెలుపుల తనిఖీలు, గుర్తింపు కార్డు పరిశీలించి అనుమతించనున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా కో ఆపరేటివ్ అధికారి ఆర్. శ్రీరాములు నాయుడు వివరాలు తెలియ చేస్తూ, అర్బన్‌బ్యాంకు పరిధిలో 16 బ్యాంచిలలో 3 బ్యాంకు నియోజక వర్గాలలో రెండు బ్యాంకు నియోజక వర్గాల లో11 డైరక్టర్ల పోస్టులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఇందుకోసం 74,585 మంది ఓటర్లు తమ ఓటు హక్కును కలిగి ఉన్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరం పరిధిలోని 8బ్రాంచిలలో 70,519 మంది ఓటర్లు కోసం48పోలింగు కేంద్రాలను ఎస్‌కేవిటీ డిగ్రీ కాలేజీ, ఎస్‌కేవిటి ఇంగ్లీషు మీడియంహై స్కూల్‌రెండు ప్రాంగణాల్లో ఏర్పాటు చేశామన్నారు.దివాన్‌చెరువు,భీమవరం,అమలాపురం ,విశాఖపట్నం సీతమ్మధార,గుంటూరుబ్రాంచీలలోఓటింగు ప్రక్రియా లో భాగంగా 4,066 ఓటర్లు తమ ఓటు హక్కును వేసేందుకు ఏర్పాటు చేశామని తెలియ చేసారు. ఓటింగ్ పూర్తి అయిన తదుపరి భద్రత మధ్య రాజమండ్రికి తీసుకుని రావడం జరుగుతుందని తెలియ చేశారు. ఎన్నికల అధికారిగా వి.కృష్ణ కాంత్‌వ్యవహరిస్తారని తెలియ చేసారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఏ.చైత్ర వర్షిణి, జిల్లా సహకార అధికారి ఆర్. శ్రీరాములునాయుడు,ఏఎస్పీఅడ్మిన్‌ఎస్ ఆర్ రాజశేఖర్‌రాజు, జిల్లాపాఠశాల విద్యా అధికారి కె.వాసుదేవరావు, బ్యాంకు ఎన్నికలఅధికారి/డివిజనల్‌సహాకారఅధికారి వి. కృష్ణకాంత్, డిఎస్పీ విజయ పాల్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.శరత్ బాబు, అర్బన్ బ్యాంకు అధికారులు కార్యదర్శికె.స్వరాజ్యలక్ష్మి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద

10 అడుగులకు నీటిమట్టం..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న అతి భారీ వర్షాలకు నీలేరు నీరుతోడై ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 10అడుగులకు చేరింది.

గత మూడు రోజులుగా 9.5 అడుగుల వద్ద నిలకడగా ఉన్న నీటిమట్టం గురువారం పెరిగింది. ఇన్ ఫ్లో 1.53లక్షల క్యూసెక్కులు కాగా, అవుట్ ఫ్లో 1.43లక్షల క్యూసెక్కులు ఉంది. పంట కాలువలు ద్వారా 8,700 క్యూసెక్కుల సాగినీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ముంపు సమస్యకు పరిష్కారం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆత్రేయపురం జలమయం అయ్యింది. డ్రైనేజీలు ఆక్రమణకు గురి అవ్వడంతో పూడికుపోయిన డ్రైనేజీలు మురుగు కాలువలతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు మండల టీడీపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు గురువారం జేసీబీల సాయంతో పూడికతీత పనులు చేయించారు. వెంకటరాజు పర్యవేక్షణలో వర్షంనీటి నుండి ముంపు సమస్య పరిష్కరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట ముదునూరి రాంబద్రిరాజు, శ్రీనివాసరాజు, సాగి చక్రవర్తి రాజు తదితరులు ఉన్నారు.

అవగాహనా ర్యాలీ

కాకినాడ,మేజర్న్యూస్ ప్రతినిధి : రోడ్డు ప్రమాదాల నివారణకు న్యాయస్థానాలు కూడా తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. ఈ నేపథ్యంలో కాకినాడ న్యాయస్థానాలకు చెందిన అదనపు జడ్జిలు పోలీసు శాఖతో కలిపి గురువారం ర్యాలీలు నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. కాకినాడ మూడో అడిషనల్ జిల్లా జడ్జి పి.కమలాదేవి, నాల్గవ అడిషనల్ జిల్లా జడ్జి ఎం.హరి నారాయణ, మరో అడిషనల్ జిల్లా జడ్జి నీతికా అరోరా కాకినాడలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు వివరించారు. ద్విచక్ర వాహనచోదకులుహెల్మెట్ధరించాలి,కార్లలో ప్రయాణించి నప్పుడు సీట్బెల్ట్ ధరించాలి అంటూ అవగాహన కల్పించారు. కాకినాడ ఒకటి, రెండు ట్రాఫిక్ సిఐలు నూనె రమేష్, చైతన్య కృష్ణ, లాఅండ్ఆర్డర్ పోలీసులు, న్యాయవాదులు కార్యక్రమంలోఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెరవలిలో పౌరసరఫరాల శాఖ బియ్యం, కందిపప్పు స్టోర్ ప్రారంభం

- ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- గత ప్రభుత్వ హయాంలో పౌరసరఫరాల శాఖను దోచుకుతిన్న ద్వారంపూడి కుటుంబం

పెరవలి,మేజర్న్యూస్ :కొత్తపల్లి ఆర్యవైశ్యకళ్యాణమండపం ప్రాంగణంలో జూలై18వ తేదీ గురువారం పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యం లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసిన బియ్యం కందిపప్పు స్టాల్ ను రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఈ స్టోర్లో సూపర్ ఫైన్ రకం బియ్యం కిలో 49 రూపాయలకే అందిస్తారని గతంలో ఇది 55 రూపాయల 85 పైసలు ఉండేదని ఫైన్ రకం ముడి బియ్యం కిలో 48 రూపాయలకే అందిస్తారని కందిపప్పు దేశవాలి రకం 160 రూపాయలకు ఈ స్టోర్లో దొరుకుతుందని బహిరంగ మార్కెట్లో అదే రకం కందిపప్పు విలువ ప్రస్తుతం కిలోరూ.181లు అన్నారు. కావున స్థానిక ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పౌరసరఫరాలశాఖ మంత్రిగా నాదెండ్ల మనోహర్ అత్యంత సమర్థవంతంగా నీతి నిజాయితీలతో పనిచేస్తున్నారని ఆయన హయాంలో పౌరసరఫరాల శాఖను ప్రక్షాళన చేస్తారని తద్వారా ప్రజలకు మంచి సేవలు అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో పౌరసరఫరాల శాఖను ఒకే కుటుంబం హయాంలో గత ప్రభుత్వంలో పెద్దలు దోచుకున్నారని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా, ఆయన తండ్రి సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్గా, ఆయన తమ్ముడు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పౌరసరఫరాల శాఖను కబ్జా చేసి ప్రజాధనాన్ని లూటీ చేశారని ఆయన ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా ప్రస్తుత రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారినీ ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో జరిగిన పొరపాట్లు దోపిడి జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమ ప్రభుత్వంఅటువంటి దోపిడీని ప్రోత్సహించదని అత్యంత పారదర్శకంగా ఉంటూ ప్రజలకు మేలు చేకూర్చే విధంగా మసులుకోవాలన్నారు. దేశంలోనే అత్యంత అనుభవశీలి ఎక్కువ కాలం ముఖ్యమంత్రి చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు పేదవాడి కంటి కన్నీరు తుడవటమే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి మన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు మా పర్యాటక శాఖలో కూడా ప్రక్షాళన మొదలుపెట్టామని అవినీతిపరులను ఇంటికి పంపించి పర్యాటకశాఖ ప్రతిష్ట పటిష్టపరిచి పర్యాటకశాఖ సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తేవడం మా లక్ష్యం అన్నారు. తనను మంత్రివర్గంలో సభ్యుడిగా చేసినందుకు తనపై నమ్మకం ఉంచినందుకు జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పనికి ఆహార పథకం నిధులను మన నిడదవోలు నియోజకవర్గం లోని మూడు మండలాలకు సిమెంట్ రోడ్ల నిమిత్తం కేటాయించామని పెరవలి మండలానికి మూడు కోట్ల 20 లక్షలతో త్వరలో సిమెంట్ రోడ్లు అవసరం ఉన్న చోట ప్రతిపాదించిన చోట వేస్తున్నామని త్వరలో మరొక కోటి రూపాయలు పెరవలి మండలానికి సిమెంట్ రోడ్ల నిమిత్తం మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే కాలంలో అభివృద్ధిలో నిడదవోలు నియోజకవర్గాన్ని పరుగులు పెట్టిస్తానని ఆయనహామీఇచ్చారు.ఆర్యవైశ్యులు సేవల్లో ముందుంటారని వారి యొక్క సహకారం తీసుకుని అభివృద్ధిలో ముందుకు వెళ్తామని అన్నారు ఈ సందర్భంగా పెరవలి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మంత్రి దృష్టికి ఒక ప్రతిపాదన తీసుకువచ్చారు. పెరవలి మండలంలో ఒక్కొక్క గ్రామానికి లక్ష రూపాయలు చొప్పున కేటాయించి తమకు అత్యంత గౌరవాన్ని ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోతో ప్లాస్టిక్ నిర్మూలించడానికి తమ వంతు సాయంగా ప్రతి ఇంటికి ఒక జ్యూట్ బ్యాగు అందిస్తామని ఆ కార్యక్రమానికి మంత్రి దుర్గేష్ తప్పనిసరి రావాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి అభివృద్ధి కార్యక్రమాలకు తాను ఎప్పుడూ ముందుంటానని ఇంత చక్కటి కార్యక్రమాన్ని చేస్తున్న మీకు వెన్నుదన్ను గా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశాన్ని నిర్వహించిన నిర్వాహకులు ప్రోటోకాల్ పాటించకపోవడం స్థానిక ప్రజాప్రతినిధులను వేదికపైకి పిలవకపోవడం గమనించిన మంత్రి దుర్గేష్ కలగజేసుకుని స్థానిక ప్రజా ప్రతినిధులను వేదికపైకి పిలిచి ప్రోటోకాల్ సమస్యలు తలెత్తకుండా చేయడంతో ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, పెరవలి ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు తోపాటు ఎమ్మార్వో డి సుధ, ఎంపీడీవో హేమామహేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని, సివిల్ సప్లై డిటి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అధికాల కృష్ణమ్మ, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, నల్లాకులవారిపాలెం సర్పంచ్ నల్లకుల వెంకటేశ్వరరావు (కోటా శ్రీను), పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీల కుమారి, పెరవలి సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్, తెదేపా మాజీ మండల అధ్యక్షుడు సలాది కృష్ణమూర్తి డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతిరాజు రవివర్మ, ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, సలాది శ్రీహరి, నాగిరెడ్డి నాగేశ్వరరావు, నందిప శ్రీనివాసచక్రవర్తి పాల్గొన్నారు.

కుష్టువ్యాధి వ్యాధి నిర్మూలనకు చర్యలు

- ఈనెల 18 నుంచి ఆగస్టు 2వరకు ఇంటింటి సర్వే విజయవంతానికి కృషి
- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

కాకినాడ,మేజర్న్యూస్: జిల్లాలో కుష్టువ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కుష్టువ్యాధి నిర్మూలన చర్యలకు సంబంధించి వివిధ శాఖల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టువ్యాధి గుర్తింపు, నివారణకు తీసుకోవాల్సినజాగ్రత్తలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో కలిసి గొడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూజిల్లాలోకుష్టువ్యాధి వ్యాప్తికి కారణాలను గుర్తించి, వాటిని నివారించాలన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 నుంచి ఆగస్టు 2 వరకు జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో కుష్టువ్యాధి వ్యాప్తి చెందడానికి వీల్లేదని స్పష్టం చేశారు. కుష్టువ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని చాలావరకు అరికట్టవచ్చునని, వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించవచ్చునని సూచించారు. దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఈ వ్యాధి కారణాలు, చికిత్స, నివారణా చర్యలను ప్రజలకు వివరించాలని కోరారు. మహిళాసంఘాలసభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ పాఠశాలలో ప్రతీ విద్యార్థినీ తనిఖీ చేసి, స్పర్శ లేని మచ్చలు, ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే గుర్తించాలన్నారు. కుష్టువ్యాధిని ముందుగానే గుర్తించడం ద్వారా కుష్టువ్యాధి నివారించవచ్చునని, అలాగే ఈవ్యాధినిఎండీటి చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చునని సూచించారు. జిల్లాలోని ప్రతీ ఇంటిలో సర్వే జరగాలని స్పష్టం చేశారు. జిల్లా ఆసుపత్రుల్లో కూడా తమవద్దకు వచ్చే రోగుల్లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి, చికిత్స అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సర్వే కోసం ఇంటివద్దకు వచ్చే ఆశావర్కర్లు, వైద్య సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, తమ దేహంపై స్పర్శలేని మచ్చలు, వ్యాధి ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే వివరాలను వారికి తెలియజేసి, కుష్టురహిత జిల్లాగా మార్చేందుకు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

కుష్టువ్యాధి లక్షణాలు ఇవే :
- చర్మంపై స్పర్శ, నొప్పి, దురద లేని మచ్చలు.
- చర్మంపై ఎర్రని లేదా రాగిరంగు మచ్చలు.
- చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడిపెలు.
- కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం.
- కనుబొమలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం
- నొప్పిగా ఉన్న నరములు
- చేతులు, పాదాలు, నరాల్లో తిమ్మిర్లు.
- అరిచేతులు, పాదాలు స్పర్శ లేకపోవడం,పొడిబారిపోవడం.
- చేతులు, పాదాల్లో నొప్పి తెలియని గాయాలు, పుండ్లు.
- చేతివేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం.
- చల్లని, వేడి వస్తువులను గుర్తించలేకపోవడం.
- చేతులనుంచి వస్తువులు జారీపోవడం.
- మణికట్టు లేదా మడమను పైకి లేపలేకపోవడం
- కాళ్లనుండి చెప్పులు జారిపోవడం.

ఈ సమన్వయ సమావేశంలో మూడవ అడిషనల్ జిల్లా జడ్జి పి.కమలాదేవి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాజె.నరసింహ నాయక్, జిల్లా కుష్టు వ్యాధి నియంత్రణాధికారి డా.ఆర్ రమేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి డీ.నాగార్జున, ఇతర వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌ను బదిలీ చేయాలని నిరసన

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్గా పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మి, కౌన్సిలర్ వాసును బదిలీ చేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఆస్పత్రి ఎదుట గురువారం ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి మిగతా డాక్టర్లు, వైద్య సిబ్బంది మధ్య గత కొద్ది రోజులుగా విభేదాలు తలెత్తడంతో ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు.

ఈనేపథ్యంలో నాలుగు రోజుల క్రితం రంపచోడవరం వచ్చిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కలిసి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి పై ఫిర్యాదు చేసి, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేరోజు సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆసుపత్రి సందర్శించి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగు పరచడానికి చర్యలు తీసుకుంటామని, డాక్టర్స్ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. అయినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి కు వ్యతిరేకంగా ఆసుపత్రి వైద్యులు సిబ్బంది ఆందోళన చేయడం విశేషం. ఆసుపత్రి గొడవలు విషయంలో ఉన్నతాధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వడిశలేరు పంచాయితీ కార్యదర్శికి.. కలెక్టర్ ఆదేశించినా పట్టట్లే..?

కాసులే ముఖ్యం

ఉమ్మడిగోదావరి జిల్లాలసూర్యబ్యూరో :మాకు కాసులేముఖ్యం... పై అధికారి డి.పి.వో.అయితే నాకేంటి,కలెక్టర్అయితే ఏంటి.. అవసరమైతే కటకటాల్లోకైనా వెళ్ళడానికి వెనుకాడం అంటూ వడిశలేరు పంచాయితీ సిబ్బంది బరితెగిస్తూ పరువు తీస్తూ...గరికిపాటి డవలపర్స్ ఇచ్చిన, ఇస్తున్న కాసులే ముఖ్యం, అమ్యామ్యాల కోసం ఎంతకైనా దిగజారుతామనివడిశలేరుగ్రామానికిపాపం అంటగడుతు న్నారు. ఈ గ్రామంలో సర్వే నెంబర్లు365/3,367,368,368/ఎ,368/బి, 368/సి, 368/డి,369,370,371,372/2,373/2,374/2,375/1లలో గరికిపాటి డవలపర్స్ యాజమాన్యం గ్రీన్ విలేజ్ ఫాం ల్యాండ్ పేరుతో సుమారుగా 40 యకరాల్లో అక్రమంగా నిబంధనలకు వ్యతిరేకంగా నాన్ లేఅవుట్ వెంచర్ వేస్తున్నారు. ఇందులో వ్యవసాయ భూమి చుట్టూ ప్రహారీ గోడలు నిర్మించారు. నాన్ లేఅవుట్ ప్లాన్ గీయించి 30 అడుగుల రోడ్లు విడదీసారు.సైట్కినాన్ లేఅవుట్ ప్లానును తయారుచేసి దానికి అనుకూలంగాతారురోడ్లు, సిమెంట్లు డ్రెన్లు, ప్లాట్లను మక్కు రాళ్ళతో విడదీశారు. కొన్నిప్లాట్లకునాలుగు వైపులా గోడలు నిర్మించారు. అందులో రేకులతో, సిమెంటు గదులు నిర్మించి కాటేజీలు కట్టారు. ఇలా ఎక్కడ అనుమతి అన్నది లేకుండా తమకు తోచిన విధంగా 40 యకరాల్లో నాన్లేఅవుట్వెంచర్వేస్తూ అమాయకులకు అమ్మకాలు పెట్టారు.అక్రమ నాన్ లేవటం వెంచర్ను అడ్డుకుని, నిరోధించిజీవో నెం.443 ప్రకారం ఎన్ఫోర్స్మెంట్ అధికారిగా పంచాయితీ కార్యదర్శి ఉద్యోగంనిర్వహించి గరికిపాటిడ వలపర్స్ యాజమాన్య అక్రమాలు, బరితెగింపును అడ్డుకోవాలి. కానీ అలాచేయకుండా కార్యదర్శి సత్యనారాయణ అవినీతికి పాల్పడ్డాడని ప్రజలు చెబుతున్నారు. అందినకాడికి లక్షల్లో లంచాలు పుచ్చుకున్నాడని అంటున్నారు. అక్రమార్కులకు పూర్తి సహకారం అందించి వారు చేసే అక్రమాలకు సహాయ సహకారాలు అందించారని చెబుతున్నారు. అధికారిక అనుమతులు ఉన్న వెంచర్ కంటే ఎక్కువ ప్రచారం చేసి అమాయకులకు వల వేసి పట్టుకొని మరీ అమ్మకాలు పెట్టారట గరికిపాటి డవలపర్స్.. బాధితుల వైపు సూర్య బృందం నిలబడి సంచలన కథనాలతో పత్రికలో వార్తలు రావడంతో రెవిన్యూ, పంచాయితీ జిల్లా అధికారులు కలెక్టర్ ప్రశాంతి, రుడా విసి బాలస్వామి స్పందించారు.వేంటనే పంచాయితీ కార్యదర్శిని ప్రశ్నించారు. అక్రమ వెంచర్ని కూల్చివెయ్యాలని ఆదేశించారు.దీంతోఅవినీతి బయటపడు తుందని సెలవు పెట్టి, ఫోన్లు ఆపేసి అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు పంచాయితీ కార్యదర్శి.వడిశలేరు గ్రామ పంచాయితీ జూనియర్ అసిస్టెంట్సుబ్బారాయుడుకదిలాడు..గరికిపాటిడవలపర్స్ యాజమాన్యం ముందు నిలబడలేకపోయాడు. తూతూమంత్రంగా హెచ్చరిక బ్యానర్ ఒకటి పెట్టారు. పది నిమిషాల్లో ఆ బ్యానర్ను తొలగించారు.

గరికిపాటి డవలపర్స్ అక్రమాలపై కలెక్టర్ ప్రశాంతి తనిఖీలు చెయ్యాలని ఇక్కడి ప్రజలుకోరుతున్నారు.లేకపోతేఇన్ని చట్టాలు, జీవోలు, అధికారులు ఉన్నా అక్రమార్కులను ఏమీ చేయలేకపోతే వడిశలేరులోని గరికిపాటి డవలపర్స్ని స్వార్థిగా తీసుకునిఅందరురియల్టర్లు ఇదేవిధం గా 30 అడుగుల్లో రోడ్లు, సామాజిక స్థలం 10 శాతం దిగమింగేసి, ఒక్క రూపాయి ఫీజులు పంచాయితీకి గాని రుడా ఖజానాకి గాని చెల్లించకుండాఅక్రమార్కులుచెలరేగేఅవకాశంపొంచిఉంది. పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణకు ఎవరు సెలవు మంజూరు చేశారు, అతని అవినీతి అక్రమాలపై విచారణ నిర్వహిస్తూ, గరికిపాటి డవలపర్స్ యాజమాన్యం వారి గ్రీన్ విలేజ్ ఫాం ల్యాండ్లో అక్రమ నిర్మాణాలపై తనిఖీ బృందం తనిఖీలు చేసిచట్టవ్యతిరేకంగాఉన్నవాటిని తొలగించాల ని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రశాంతిని ప్రజలు వేడుకుంటున్నారు.

వాహన చోధకులు విధిగా హెల్మెట్ ధరించండి

- సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్వరరావు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : మోటార్ వాహన చోధకులు హెల్మెట్ విధిగా ధరించాలని రోడ్డు ప్రమాదా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుతుందని మరో పునర్జన్మ హెల్మెట్ ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. గురువారం రామచంద్రాపురం మండల లోక్అదాలత్ ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ జరిగింది. సబ్ కోర్టు ప్రాంగణము నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని మెయిన్ రోడ్డు మీదగా ర్యాలీ కొనసాగింది. న్యాయవాదులు,పోలీసుసిబ్బంది హెల్మెట్లు ధరించి మోటారుసైకిల్తో ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్అధ్యక్ష,ఉపాధ్యక్షులు పిల్లి మురళీమోహన వెంకట రమణ, పలివెల సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది జయశంకర్, కార్యదర్శి వాడ్రేవు సాయి ప్రసాదు, వెలగల నరేంద్ర కుమార్ రెడ్డి, జూనియర్ న్యాయవాదులు ప్రతినిధి పిల్లా పృథ్వి, నేలపాటి వీరభద్రరావు, ఇనకోటి గంగాధర్, చిప్పాడ గోవిందాచార్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు వికాస డిగ్రీ కళాశాల విద్యార్థులు, లోక్ అదాలత్ సిబ్బంది కే.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ ప్రక్రియ దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

కాకినాడ, మేజర్న్యూస్ : జిల్లాలో ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ ప్రక్రియ పిండ లింగనిర్ధారణకు దుర్వినియోగం చేసినట్లయితే వారికి మూడు సంవత్సరాల శిక్ష,పదివేలరూపాయలఫైన్తో పాటు స్కానింగ్ సెంటర్లను సీజ్చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కోర్టు హాలులో పిసి, పిఎన్డిటి చట్టం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అల్ట్రా స్కానింగ్ సెంటర్ లు అక్రమ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలకు చేసి ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని సమాచారం ఉందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసు నమోదు చేసి స్కానింగ్ సెంటర్లను క్లోజ్ చేయాలని కలెక్టర్ సంభందిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లపై డెకాయట్ ఆపరేషన్లతో రహస్య నిఘా మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లాలో క్రొత్తగా 3 ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ ఏర్పాటకు అనుమతి, ఆరు సెంటర్ల రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కొరకు అందిన ధరఖాస్తులపై క్షేత్రాధికారుల పరిశీలన నివేదికలను సమీక్షించి కమిటీ ఆమోదం తెలిపింది. అలాగే సెంటర్ల చిరునామా, యంత్రాలు, సిబ్బందికి సంబందించిన మార్పులు, సెంటర్ల మూసివేతకు అనుమతి కోరుతూ అందిన 8 ధరఖాస్తులకు అంగీకారం జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడ శిశు వల పట్లవివక్షధోరణిసమాజంలో అక్కడక్కడా ఇంకా కొనసాగుతోందని, దీనిని పూర్తిగా అరికట్టేందుకు పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ చట్టంలో నిర్దేశించిన అంశాలను జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లు ఖచ్చితంగా పాటించేలా మరింత నిశిత పర్యవేక్షణ పాటించాలని కోరారు. గడచిన మార్చి నుండి అధికారులు స్కానింగ్ సెంటర్లపై 98 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించారని, జిల్లాలో ఆడ శిశు జననాల గణాంకాలను విశ్లేషించి తక్కువ స్థాయిలో ఉన్నట్లు గమనించిన ప్రాంతాల్లో ఈ రహస్య కార్యకలాపాలను మరింత ఎక్కువగా నిర్వహించాలని సూచించారు.

జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరిగినట్లు సమాచారం ఉన్నట్లయితే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004253365కు తెలియజేయలని జిల్లా కలెక్టర్ సూచించారు. చట్టం పటిష్ట అమలుతో పాటు, లింగ వివక్ష ధోరణలను సమూలంగా రూపుమాపేందుకు సమాజ దృక్పథంలో మార్పుకు కృషి చేయాలని ఆయన అధికారులను కోరారు. జిల్లా మూడవ అడిషనల్ జిల్లా జడ్జి పి.కమలాదేవి మాట్లాడుతూ పిసి అండ్ పిఎన్డిటి యాక్ట్ ను ప్రతిష్టంగా అమలు చేయాలని ఆమె సూచించారు ఎక్కడ డివేషన్ లేకుండా ఈ యాక్ట్ ను అమలు చేసి అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు కాకుండా చర్యలు చేపట్టాలని, ఎక్కడైనా జరిగినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జడ్జి సూచించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి,డిఎంహెచ్ఓ డా.జె.నరశింహ నాయక్, దిశ డిఎస్పి ఆర్.రామచంద్రరావు, డిసిహెచ్ఎస్ డా.ఎస్.స్వప్న, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.పి.సరిత, జిజిహెచ్ రేడియాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.కె.ఎస్.సునీత, గైనోకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.డి.ఉషశ్రీ, ఐవిఎఫ్ సెంటర్ వైద్యులు డా.ఎస్.నందీశ్వరి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కె.వెంకటేశ్వరరావు (చేంజెస్), పి.చక్రవర్తి (నీడ్), ఎస్.అప్పలనాయుడు (ఉమా మనోవికాశ కేంద్రం) పాల్గొన్నారు.

ఏలేరు గోదావరి అనుసంధానంతో భూములకు మహర్ధశ..

- ఎమ్మెల్యే వరుపుల..

ఏలేశ్వరం, మేజర్న్యూస్ : రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభరాజా అన్నారు.గురువారం ఏలేశ్వరం విచ్చేసిన ఆమె రైతుల పొలాలకు ఖరీఫ్ సీజన్కు నీరందించేందుకు చర్యలు చేపట్టారు.దీనిలో భాగంగా ఏలేరు ప్రోజెక్టు వద్ద గంగా మాతకు ప్రత్యేక పూజలునిర్వహించి నీటిని విడుదల చేసారు.ఈసంధర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రబాబు,లోకేష్,పవన్కళ్యాణ్ కూటమిలో రైతులను అన్నివిధా ప్రోత్సహించేందుకు కృషిచేస్తునారన్నారు.దీనిలో భాగంగా ఖరీఫ్ జీన్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టారన్నారు. ఏలేరు ప్రోజెక్టు పరీవాహక ప్రాంతంలో వరష్పఆతం సరిగి లేకపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ ఉన్న వ్యక్తిగా ఏలేరు గోదావరి అనుసంధానం చేయడంద్వారా ఏలేరుప్రోజెక్టులోనికి నీరందించడం జరిగిందన్నారు.దీనితో ఖరీఫ్ సీజన్లో రైతులకు నీటి ఎద్దడి లేకుండాసంవృద్ధిగా నీరు అందించడం జరుడుతుందన్నారు.ఏలేరు ఆయకట్టు 6800 ఎకరాలు ఉండగా దీనికి అనుసంధానంగా తిమ్మరాజ చెరువుకు మరో19వేల ఎకరాలు ఆయకుట్ట ఉందన్నారు.ఏలేరు జలాలపై ప్రత్తిపాడు,కిర్తంపూడి,గొల్లప్రోలు, పిఠాపురం,జగ్గంపేట,సామర్లకోట,యు.కొ

రాయలవారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నానాజీకి వినతి

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఎమ్మెల్యే పంతం నానాజీని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, కొండయ్యపాలెం శారదాదేవి గుడికి వెళ్లే నాలుగు రోడ్ల జంక్షన్ నందు దేశ భాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాషను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహారాజు శ్రీకృష్ణ దేవరాయల కాంస్య విగ్రహాన్ని నూతనంగా ఏర్పాటు చేయాలని కోరుతూ కరపత్రాన్ని కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి దాసు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ సానుకూలంగా స్పందిస్తూ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రంగా మిత్రమండలి సభ్యులు మరియు జేఏసీ నాయకులు, ఆంధ్రకాపు సద్భావన సంఘ సభ్యులు, శ్రీకృష్ణదేవరాయల అభిమానులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై ర్యాలీ, మానవహారం

పెద్దాపురం మేజర్ న్యూస్ : హైకోర్టు మరియు పెద్దాపురం ఏడవ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి ఆదేశాల మేరకు గురువారం మండల న్యాయ సేవాధికార కమిటి ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడం మరియు మోటారు వాహనాల చట్టంపై అవగాహన నిమిత్తం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎంఆర్ కాలేజి నుండి మున్సిపల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవ హారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ వై.రవికుమార్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.హం నాధరెడ్డి, ఎం.ఆర్ కాలేజి ప్రిన్సిపాల్ జి.జ్యోతిర్మయి, న్యాయవాదులు ఎం.రాంబాబు, వల్లిబాబు, పి.చిన చంటి, ఎస్.విశాలాక్షి, సోషల్ వర్కర్లు నూతలపాటి అప్పలకొండ, కోర్టు వలంటీర్లు వి.ఎస్.ఎన్.మూర్తి, రెహమాన్, లక్ష్మీ, పోలీస్ సిబ్బంది, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది, ఎంఆర్ కాలేజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భూదందాలు, వనరుల దోపిడీ తప్ప అభివృద్ధి ఏది?

– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : వైసిపి ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో భూదందాలు, సహజ వనరుల దోపిడీ, ఇతర అక్రమాలు తప్ప అభివృద్ధి అనేది లేదని, ప్రజలను మోసం చేసారని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విమర్శించారు. రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్డీయే కూటమి పార్టీల నాయకులతో రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. దానిలో భాగంగానే వైసిపి పాలకులు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఏంత దోచుకున్నానో ఆధారాలతో సహా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి శ్వేత పత్రం ద్వారా వివరించారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయని, వాటి విలుప రూ.35,576 కోట్లు పైనేనని, అలాగే ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.3,750 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో : 512ను రద్దు చేయడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ నేతలు భూదోపిడీకి పాల్పడ్డారని, ప్రైవేటు వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ గా నియమించి పేద ప్రజల భూములను కొట్టేయాలని పన్నాగం పన్నారన్నారు. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు సైతం అమలు చేయలేదని, కానీ నల్ల చట్టంలోని లొసుగులను గ్రహించిన జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో 572ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకున్నారని, సొంత వారి కోసం రికార్డులు సృష్టించే ఎత్తుగడను

జగన్ రెడ్డి పన్నాడని ఆరోపించారు. తక్కువ ధరకు రైతుల నుంచి భూములను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి ఇళ్ల స్థలాల కోసం అమ్మిన వైసీపీ నేతల బాగోతాలు గురించి సాక్ష్యాధారాలతో సహా శ్వేతపత్రంలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఇళ్ల పట్టాల్లో వైసీపీ నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని, వీరి దగ్గర మంచి ప్రతీ రూపాయి వసూలు చేసి ప్రజా ఖజానాకు జమకడుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములను, తిరుపతి, రేణుగుంటలోని మఠం భూములను, పుంగనూరులో 982 ఎకరాలు కొట్టేశారని, అలాగే దస్పల్లా భూములను కొట్టేసి ఇళ్లు కట్టారన్నారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి కాజేసేందుకు యత్నించారని, వీటిపై విచారణ చేపట్టి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందన్నారు. 13,800 ఎకరాల అవ భూములను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారని, తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారని, అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునే వారని, వాటిలో భవనాలు కట్టుకున్నారని విమర్శించారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజా ధనాన్ని వృధా చేశారని, భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారని, భూముల రీసర్వే పేరుతో పాస్ బుక్‌లపై జగన్ చిత్రం ముద్రించుకున్నారని ఆరోపించారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు ఇచ్చుకున్నారని, మొత్తం రూ.3 వందల కోట్ల విలువైన భూమిని కేటాయించుకున్నారని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విమర్శించారు. కొండలను సైతం జగన్ రెడ్డి ప్రభుత్వం అనకొండల్లా మింగేసి గుండులు కొట్టేశారని, ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ ఎమ్మెల్యేలే అక్రమంగా భూగర్భ వనరులను తవ్వేశారని, వైసీపీ నేతలు ఇసుకాసురల అవతారాలెత్తి ఇసుకను మింగేశారని, వందలాది టిప్పర్ల ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి నూతన ఇసుక విధానం పేరుతో భవన నిర్మాణ రంగాన్ని అప్పటి జగన్ రెడ్డి ప్రభుత్వం కుప్ప కూల్చిందని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను సైతం వైసీపీ నాయకులు వదిలి పెట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రంపచోడవరం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్, డొంకరాయి ఎంపీటీసీ కరకా వెంకటరమణ, ప్రేమ్ కిరణ్, రంపచోడవరం మండల మాజీ అధ్యక్షులు అడబాల బాపిరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి పి. మోహన్, సలాది బాపిరాజు, సింహాచలం, సిద్దా వెంకన్న, చవలం బాపిరాజు, కేశిరెడ్డి సతీష్, శివ, మఠం ప్రవీణ్, కొండబాబు, సత్యవతి, ఇబ్రహీం, జనార్ధన్, గంగవరం మండల అధ్యక్షులు పాము అర్జున్, వీరబాబు, కొండబాబు, శివ, బిజెపి నాయకులు జిల్లా కన్వీనర్ వీకా బుల్లికొండలు దొర, జనరల్ సెక్రెటరీ బొజ్జిరెడ్డి, వీరబాబు, వెంకటేశ్వర దొర, బాలు రెడ్డి, కృష్ణారెడ్డి, సూర్యచంద్ర, సుబ్బారావు, జనసేన మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాసరావు, సమన్వయకర్త కుర్ల. రాజశేఖర్ రెడ్డి, కె వెంకన్న దొర తదితరులు పాల్గొన్నారు.

21న రాయప్రోలుకు చెరుకుపల్లి పురస్కారం



కాకినాడ,మేజర్‌న్యూస్ : వేదవిజ్ఞాన ప్రతిష్టానం మరియు అఖిలభారత జ్యోతిష సమాఖ్య సంయుక్తాధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా ఈనెల 21నప్రతిష్టాన వేదవిభాగ అధ్యక్షులు పురోహిత బ్రహ్మపండిత రాయప్రోలుప్రసాద్ శర్మను ప్రముఖ జ్యోతిష పండితులు స్వర్గీయ డా॥ చెరుకుపల్లి లక్ష్మీనృశింహశర్మ స్మారక పురస్కారంతో సత్కరిస్తున్నట్లు సమాఖ్య రాజమండ్రి శాఖ అధ్యక్షులు డా॥ పుసులూరి ఫణిశర్మ తెలిపారు.కాకినాడ రామారావుపేట లోనున్న ప్రతిష్టాన భవనంలో (వేదపాఠశాల) ఉదయం 9గం॥ల నుండి ఆషాడ పూర్ణిమ మరియు వ్యాస పూర్ణిమ సందర్భంగా హోమ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. హోమ అనంతరం తీర్ధప్రసాద వితరణ కార్యక్రమం వుంటుందన్నారు. సాయంత్రం 5గంటల నుండి డా॥చేరుకుపలి చిత్రపటానికిభక్త్యాంజలి ఘటిం చడం అనంతరం రాయప్రోలును సన్మానించుకునే కార్యక్రమం జరు గుతుందన్నారు. శిష్యులు మరియు విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిసిందిగా విజ్ఞప్తి చేసారు. ఇతర వివరాల కోసం ఫణి శర్మ 80199 66999,శర్మ 8374763775, దత్తాత్రేయశర్మ 9494663775, రాజేష్ 9949053889, సత్తిబాబు9492146130 లలో సంప్రదించవచ్చు అన్నారు.

ఎథికల్ హ్యాకింగ్‌పై మూడు రోజుల కార్యశాల

అల్లవరం,మేజర్‌న్యూస్ : ఓడలరేవు స్థానిక బివిసి ఇంజనీరింగ్ కళాశాలలోకంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడురోజుల ఎథికల్ హ్యాకింగ్ అనే అంశంపై కార్యశాల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మూడు రోజుల కార్యశాల ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి వివిఎస్ఏ అధ్యక్షత వహించి నానాటికి పెరుగుతున్న సైబర్ దాడుల పట్ల అప్రమత్తంగా ఉండవలసిన అవసరాన్ని ఈ కారిశాలలో విద్యార్థులకు నేర్పుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన నాగ సాయికిరణ్ మాట్లాడుతూ సైబర్ దాడుల పట్ల అవగాహన కలిగి ఉండటం, వాటిని నియంత్రించడానికి మొదటి మెట్టు అని అందుకోసం హ్యాకర్లు పాల్పడుతున్న పద్ధతులపై సున్నితమైన పరిజ్ఞానం పెంచుకోవడం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు అలాగే సమాజంలో జనాబాహుళ్యానికి అవసరమని తెలియజేశారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ ఈ కారేశాల ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలోవివిధవిభాగాధిపతులు కే.శివన్నారాయణ, డాక్టర్ ఎస్.శ్రీకాంత్, వై.వి.రమణమూర్తి,డాక్టర్ ఏ.ప్రవీణ్, ఏ.దుర్గా మాధురి కార్యనిర్వహణాధికారి, యేసు ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రగతినారీ మహిళా సంఘం (పిఎన్ఎస్) రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు

– పిఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా బి.పద్మ, వడ్లమూరి మంగా ఎన్నిక

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ కార్యాలయంలో ప్రగతినారీ మహిళా సంఘం పిఎన్ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు సమావేశం కామ్రేడ్ ముస్తాబత్తుల నాగమణి అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా పిఎన్ఎస్ రాష్ట్ర ఇన్చార్జ్ ముత్తాబత్తుల నాగమణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తక్షణమే మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని, రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మహిళలపై, చిన్నారులపై జరుగుతున్నటువంటి లైంగిక దాడులు, హత్యలను ఖండించారు. తక్షణమే మహిళల చిన్నారుల రక్షణకై ప్రభుత్వాలు పూనుకోవాలని పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆవిడ కోరారు.. మరోపక్క రాష్ట్రంలో ఎక్కడ చూసినా బాల్యవివాహాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటికి అనుగుణంగా తలెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రగతినారీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళల హక్కుల సాధనకై కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో 9 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. పిఎన్ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా బి.పద్మ, వి.మంగ ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా కే.వి.వి.లక్ష్మి, అనంతలక్ష్మి, పి.వరలక్ష్మి, సరస్వతి, తులసి మహేశ్వరి మరియు పార్వతి ఎన్నుకోవడం జరిగింది.

స్వర్ణ దేవాలయం నందు ఆగష్టు 5న తైలాభిషేక పండుగ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం – సామర్లకోట పట్టణాల మధ్యలో గల బైబిల్ మిషన్ స్వర్ణదేవాలయం స్వస్థత శాల నుంది ఆగష్టు 5వ తేదిన తైలాభిషేక పండుగ నిర్వహిం చబడునని బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి.ఆర్. ఇమ్మానుయేల్ రాజ్, బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ శ్రీమతి జ్యోతిపుష్ప, పాస్టర్ జి.జాన్ మోజెస్‌దాస్‌లు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 5వ తేది సోమ వారం ఉదయం తైలాభిషేక పండుగ 6 గంటలకు ప్రారంభ మగునని, ఈ కార్యక్రమంలో వేలాది సంఖ్యలో రాష్ట్ర నలుమూలల నుండి విశ్వాసులు పాల్గొననున్నారని తెలిపారు. వచ్చిన వార్కి ప్రేమ విందు కలదని తెలిపారు.

23 నుంచి 27 వరకు ఆధార్ క్యాంప్‌లు

– కమీషనర్ కె.వి.పద్మావతి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఈ నెల 23 నుంచి 27 వరకు పెద్దాపురం పురపాలక సంఘంలో మూడు సచివాలయల పరిధిలో ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు ఆధార్ స్పెషల్ క్యాంప్‌లు నిర్వహించడం జరుగుతుందని, మున్సిపల్ కమీషనర్ కె.వి.ప ద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పట్టణంలో వరహాలయ్యపేట, గౌరీకోనేరు–2, వీర్రాజుపేట సచివాలయాల నందు ఈ ఆధార్ స్పెషల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపుల నందు బయోమెట్రిక్ అప్‌డేట్స్, కొత్త ఆధార్ నమోదులు (0–5 సం.ల పిల్లలకు), మరియు ప్రజలకు వార్కి సంబంధించిన ధ్రువపత్రాలను వారి ఆధార్ కార్డులకు జతచేసు కోవాలని వారు సూచించారు. కావున ఈ అవకాశం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి సూచించారు.

జెఎన్‌టియుకె యూనివర్శిటీకి ఇన్‌ఛార్జి ఉపకులపతిగా డా.కెవిఎస్‌జి.మురళీకృష్ణ

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాలకు ఇన్‌ఛార్జి ఉపకులపతులను నియమిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్ గురువారం ఉత్తుర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా జెఎన్‌టియుకె ఓడిఎల్ & ఓఎల్ డైరెక్టర్ మరియు సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. కెవిఎస్‌జి.మురళీకృష్ణ జెఎన్‌టియుకె యూనివర్శిటీకి ఇన్‌ఛార్జి ఉపకులపతిగా నియమితులయ్యారు. ప్రొ. కెవిఎస్‌జి.మురళీకృష్ణ ప్రస్తుతం ఓడిఎల్ & ఓఎల్ డైరెక్టర్‌గా మరియు సివిల్ ఇంజనీరింగ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తుండగా గతంలో డైరెక్టర్, అకడమిక్ ప్లానింగ్, నరసారావుపేటలోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసారావుపేట (యుసిఇఎన్) ప్రిన్సిపాల్‌గాను విధులు నిర్వర్తించారు .అదేవిధంగా జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.ఆర్.శ్రీనివాసరావు మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్శిటీ ఇన్‌ఛార్జి ఉపకలపతిగా నియమితులయ్యారు. ప్రొ.ఆర్.శ్రీనివాసరావు ప్రస్తుతం ఈఈఈ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తుండగా గతంలో డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్, డైరెక్టర్, అకడమిక్ ప్లానింగ్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా విధులు నిర్వర్తించారు.జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతిగా నియమితులైన ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మరియు మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్శిటీ ఇన్‌ఛార్జి ఉపకులపతిగా నియమితులైన ప్రొ.ఆర్.శ్రీనివాసరావులను జెఎన్‌టియుకె అధికారులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది తదితరులు అభినందించి యూనివర్శిటీని అభివృద్ధి బాటలో నిలిపేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ పై చర్యలకు డిమాండ్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి పై వస్తున్న ఆరోపణలు పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను గురువారం డిమాండ్ చేశారు. ఈమేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి పై జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నామని ఆయన తెలిపారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్ కె.లక్ష్మి అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రైబల్ సిబ్బంది, డాక్టర్స్ పై దురుసుగా ప్రవర్తిస్తున్నారని, వారు స్వేచ్ఛగా విధులు నిర్వహించలేకపోతున్నారని, అలాగే పేషెంట్స్ పట్ల సూపరింటెండెంట్ అసభ్యంగా ప్రవర్తన ఉన్నట్లు తమ సంఘం దృష్టికి వచ్చిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తెలిపారు. ప్రతి చిన్న విషయానికి దురుసుగా ప్రవర్తించడం, తిట్టడం, ఎదురు మాట చెబితే మెమోలు ఇస్తూ సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాలన్నీ చాలరోజులుగా గతం నుండి ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సిబ్బంది మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. గతంలో ఒక ట్రైబల్ డెంటల్ డాక్టర్‌ను ఇలాగే ఎటువంటి మెమో ఇవ్వకుండా టెర్మినేట్ చేయించినట్లు తెలిసిందన్నారు. సిబ్బందిని ఇబ్బంది పెడుతూ పైచాచిక ఆనందం పొందుతున్న ఇటువంటి డాక్టర్స్ ఏజెన్సీ ప్రాంతంలో పనికిరారన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి ఒక గైనకాలజిస్ట్ అయినప్పటికీ ట్రైబల్ మహిళలు డెలివరీ కి వస్తే హీనంగా చూస్తూ కనీసం ముట్టుకోని సందర్భాలు ఉన్నట్టు సిబ్బంది తెలిపారు. హాస్పిటల్‌లో అవ్వాల్సిన డెలివరీ కేసులను కావాలనే నెగ్లెట్ చేసి పై హాస్పిటల్‌కి రిఫర్ చేస్తున్నట్టు తెలిసిందన్నారు. కాబట్టి తక్షణమే ఈ విషయంపై క్షేత్రస్థాయి విచారణ జరిపి సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే శుక్రవారం పాడేరు పర్యటనకు విచ్చేస్తున్న జాతీయ ఎస్టీ కమిషన్ కు ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై ఫిర్యాదు చేస్తిన్నట్లు శ్రీను తెలిపారు. విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

భూమి రాశి పోర్టల్ ద్వారా ఎన్ హెచ్ బాధితులుకు పేమెంట్స్ వచ్చేలా కృషి చేస్తా

– ఇప్పటివరకు ఐదు కోట్లు చెల్లించాల్సి ఉంది– సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : భూమి రాశి పోర్టల్ ద్వారా ఎన్ హెచ్ 5 16 బాధితులకు రావలసిన పేమెంట్ వచ్చేలా కృషి చేస్తామని ఇప్పటివరకు 10 కోట్లు పేమెంట్ చెల్లించడం జరిగిందని మరో ఐదు కోట్లు చెల్లించాల్సి ఉందని రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. గురువారం మండలం లోని జడ్డంగి గ్రామంలో ఈ మేరకు సదస్సు నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సంతస్సులో జడ్డంగి, వట్టిగడ్డ, దూసర పాము, తంటికొండ, శరభవరం గ్రామాలకు చెందిన ఎన్ హెచ్ 516 రోడ్డు విస్తరణలో పొలాలు, ఇల్లు, షాపులు కోల్పోయిన బాధితుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో బాధితులైన నాలుగు మండలాల ప్రజల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఈ మేరకు సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా సమస్యలు తెలియజేయడానికిఈ ప్రాంతం నుండి రంపచోడవరం రాకుండా నేరుగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్డంగి లోఎన్ హెచ్ రోడ్డు బాధితుల సమస్యలు తెలుసుకోవడానికి రావడం జరిగిందని కొందరికి రావాల్సిన పేమెంట్ ప్రాసెస్ లో ఉందని సర్వర్ పనిచేయకపోవడం వల్ల కొన్ని రోజుల నుండి ఆఫ్ లో ఉండడం జరిగిందని బ్యాంకు లింకేజ్, డాక్యుమెంటేషన్ సరిగ్గా లేకపోవడం ల్యాండ్ ప్రొబ్లెంస్ తదితర వాటి వల్ల పేమెంట్ ఆగి ఉంటే ప్రభుత్వం వేరే ప్రాసెస్ ద్వారా బాధితులకు పేమెంట్ అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సబ్ కలెక్టర్ అన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా102 ఎకరాల తీసుకోవాల్సి ఉండగా ఇప్పటివరకు 50 ఎకరాలు తీసుకున్నామని 30 ఎకరాలు పెండింగ్లో ఉండగా 20 ఎకరాలు సివిల్ డిపాజిట్ స్లో ఉందన్నారు. గవర్నమెంట్ స్ట్రక్చర్స్ 311కి గాను 44 పెండింగ్లో ఉన్నాయని ఏదైతే ఎన్ హెచ్ 516 కి నోటిఫికేషన్ ఇచ్చే నాటికి 84 మిస్సింగ్ స్ట్రక్చర్స్ ఉన్నాయని వాటిని ఐడెంటిఫై చేసిఎన్ హెవీ వారికి వీటిని కలపాలని పంపించడం జరిగిందని ఆమోదం అయిన వెంటనే పేమెంట్ రావడం జరుగుతుందని సబ్ కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు ఐదు కోట్లు పేమెంట్స్ రావాల్సి ఉండగా మరో మూడు కోట్లు సివిల్ డిపాజిట్స్ లో ఉందన్నారు. 30 ఎకరాల్లో 20 ఎకరాలు పరిష్కార దిశలోనే ఉన్నాయని లింక్ డాక్యుమెంట్స్ లేనివారు స్ట్రక్చర్ వేరే వాల్యుయేషన్ తర్వాత ఇంకొక వాల్యుయేషన్ వచ్చిందో వారందరికీ ఏ విధంగా పరిష్కరించాలో ప్రభుత్వం ఒక మార్గమే కాకుండా వేరే మార్గం ద్వారా పరిష్కరించే న్యాయం చేయడం జరుగుతుందని సబ్ కలెక్టర్ అన్నారు. తాసిల్దార్ సత్యనారాయణ, డిటి సత్యనారాయణ, జడ్పిటిసి జ్యోతి, మండలటిడిపి అధ్యక్షులు పెద్దిరాజు,నాయకులు తాతారావు, వాసంశెట్టి గంగాధర్, ఎం. మోహన్ కుమార్,వైసిపి నాయకులు, పంచాయతీ కార్యదర్శి పావని, రెవెన్యూ సిబ్బంది,బాధితులు ఉన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ఋణములు మంజూరుకు ధరఖాస్తులు ఆహ్వానము

కాకినాడ, మేజర్ న్యూస్ : నేషనల్ దివ్యాంగ్ జన ఫైనాన్సు డెవలప్మెంట్ కార్పొరేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే విభిన్న ప్రతిభా వంతుల మరియు వయో వృద్దుల సహాయ సంస్థ ద్వారా జిల్లాలో ఉన్న దివ్యాంగుల యొక్క సంక్షేమంలో భాగంగా వ్యాపారము చేసుకొని అభివృద్ధి చెందుటకు డైరెక్ట్ ఋణములు మంజూరుకుగాను అర్హులైనవారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సహాయ సంస్థ కాకినాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జాయింట్ కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసితులై 8 సంవత్సరంలు నుండి 60 సంవత్సరంలు లోపు వయస్సు గల, 40 శాతము ఆపై వికలత్వం ఉన్న దివ్యాంగులు అర్హులన్నారు. మానసిక దివ్యాంగులు ఐతే 14 సంవత్సరంల నుండి అర్హులని తెలిపారు. ఒకవేళ యువ దివ్యాంగులు ఐతే ప్రొఫెషనల్స్ అయితే వయస్సు 18 సంవత్సరంల నుండి 45 సంవత్సరాలు మాత్రమేనన్నారు. ఋణము పొందుటకు ప్రభుత్వ ఉద్యోగి సెక్యూరిటీ గాని బ్యాంకు గ్యారంటి లేదా ఆస్తి తాలూకు ఒరిజినల్ దస్తావేజులు సెక్యూరిటీగా పెట్టవలెనని తెలిపారు.సబ్సిడీ ఋణముల

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

– ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల 33/11 కెవి దివిలి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా 19వ తేది ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దివిలి పరిధిలోని చదలాడ, ఉలిమేశ్వరం, కాంద్రకోట, గుడివాడ, సిరివాడ, మర్లావ, తూర్పు పాకలు, తిరుపతి, తాటిపర్తి, పులిమేరు, గోరింట, చంద్రమాంపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ (ఎపిఇపిడిసిఎల్) ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

జడ్డంగిలో బస్ షెల్టర్ నిర్మించాలి - సబ్ కలెక్టరుకు వినతి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని జడ్డంగి గ్రామంలో బస్సు షెల్టర్ నిర్మించాలని టిడిపి నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. గురువారం మండలంలోని జడ్డంగి గ్రామంలో ఎన్ హెచ్516 రోడ్డు విస్తరణలో రోడ్లు ఇళ్ళు కోల్పోయిన బాధితులకు సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ జడ్డంగి సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్ హెచ్ 516 జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగాజడ్డంగిలో వంతెనలు నిర్మాణం వలన రాళ్లు, మట్టి అడ్డుగా వేయడంతో నీరు ఎగదన్ని పొలాలు మునక ఏర్పాటుతున్నాయని, జడ్డంగిలో మడేరు ఆనకట్ట రోడ్డు, వీధిరోడ్లకు 11ఎప్రోచ్ రోడ్లు నిర్మించాలని తదితర సమస్యలతో కూడినవినతి పత్రం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్‌కు అందజేశారు.

ముంపుకు గురైన బస్టాండ్ పరిశీలించి తక్షణమే నీటిని మోటార్లతో తోడించి,

డ్రైన్సు డీసల్టేషన్ చేయాలని ఆదేశించిన మంత్రి

- వర్షాలు తగ్గగానే యుద్ధ ప్రాతిపదికన డ్రైన్స్ ద్వారా మురుగునీరు పారుదలయ్యేలా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
- అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రజలకు శుద్ధిచేసిన త్రాగునీరు అందించడం, మెరుగైన శానిటేషన్ పక్కాగా నిర్వహించాలి
- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ముంపు ప్రాంతాలను పరిశీలించిన..
- రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజులగా పడుతున్న వర్షాల కారణంగా నిడదవోలు పట్టణంలోని ముంపు ప్రాంతాలను పరిశీలించి, ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగిందని వాటి శాశ్వత పరిష్కారానికై తగు చర్యలు చేపట్టామని పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారం మంత్రి కందుల దుర్గేష్ స్థానిక నాయకులు అధికారులతో కలిసి వర్షాలు కారణంగా నిడదవోలు పట్టణంలో ముంపు కు గురైన పలు ప్రాంతాలను వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జిల్లాలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలు కారణంగా నిడదవోలు పట్టణంలో బస్టాండ్, గణపతి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్లలో వర్షపు నీరు చేరి ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించడం జరిగిందన్నారు. ముంపుకు గల ప్రధాన కారణాలను తెలుసుకొని తక్షణమే తగు జాగ్రత్తలు తీసుకునేలా మున్సిపల్ అధికారులను సిబ్బందిని ఆదేశించామన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిడదవోలులోని రోడ్లన్నీ జలమలమై య్యాయని, దీంతో నిడదవోలు పట్టణంలోని బస్టాండ్ సెంటర్, గణపతి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్లలో అత్యధికంగా వర్షపు నీరు చేరడం వలన ప్రయాణికులు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. గత ప్రభుత్వ హయాంలో డ్రైనేజీ వ్యవస్థను సరిగ్గా పట్టించుకోకపోవడం వలన చిన్నపాటి వర్షానికి ఈ ప్రాంతాలన్నీ ముప్పు గురవుతున్నాయని తెలిపారు. వర్షాలు తగ్గగానే యుద్ధ ప్రాతిపదికన వీటిపై ప్రత్యేక దృష్టిని సారించి శాశ్వత పరిష్కారం చూపించే విధంగా అధికారులు కార్యాచరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో మురుగునీరు వేగవంతంగా క్రిందికి పారుదలయ్యేలా డైనేజి వ్యవస్థను పటిష్ట పరసాలని పురపాలక అధికారులను మంత్రి దుర్గేష్ ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నిడదవోలు పట్టణంలోని బస్టాండ్, గణపతి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, క్రైస్తవ స్మశాన వాటిక తదితర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. పట్టణంలో ఎక్కడ నీరు నిలవ ఉండకుండా మోటార్లను వినియోగించి బయటకు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున మున్సిపల్, ఆరోగ్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో శానిటేషన్, బ్లీచింగ్, శుద్ధిచేసిన త్రాగునీరు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డయేరియా, డెంగు, టైఫాయిడ్ వంటి వ్యాధులు వంటివి విస్తరించకుండా ఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికి వెళ్లి వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరం మేరకు మందులు అందించాలని సూచించారు. నిడదవోలు పట్టణంలో డ్రైన్స్, ఇతర పనులకు సంబంధించిరు. 3 కోట్లు మంజూరు కొరకు రుడా ప్రపోజల్ పంపించడం జరిగిందని, మంజూరయ్యే విధంగా రోడ వైస్ చైర్మన్ తో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ డిఇ మాధవి, మునిసిపల్ ఎ ఈ హేమంత్ మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

అన్నవరంలో ఎదురు వాగును సందర్శించిన జమాల్ ఖాన్

కూనవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీలోని చింతూరు కూనవరం,వి.ఆర్ పురం ఎటపాక మండలాల్లో తుఫాను కారణంగా ఉదయం నుండి ఎడతెరపి లేని వర్షం కురుస్తుండటంతో వాగులు పొంగడంతో అన్నవరం వద్ద ఎదురు వాగు వంతెన పై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందనీ తెలుసుకుని అన్నవరం వాగును స్వయంగా ఆయనే వెళ్లి సందర్శించారు. వాగు పొంగి వంతెన పై నుండి వరద ఉధృతిగా ఉండటంతో చాలా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి.అన్నవరం వాగు వద్ద ఆగిపోయిన బాధితులతో ఆయన మాట్లాడారు. అవసరాల నిమిత్తం మండల కేంద్రాలకు వచ్చిన వారు వాగు పొంగడంతో చాల ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని వారికి అరటి పళ్ళు,బిస్కెట్ ప్యాకెట్స్ తెప్పించి ఇచ్చారు . ఆనంతరం ఆయన వారితో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తూ తూ మంత్రంగా తాత్కాలిక వంతెన వేసి ప్రజలని ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని మన ప్రభుత్వం దృష్టికి శాశ్వత పరిష్కారం దిశగా పై అధికారులు,నాయకులు దృష్టికి గ్రామాల ప్రజల సమస్యను తీసుకు వెళ్లి వంతెన నిర్మాణం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.మరో ప్రక్క గోదావరి నది భద్రాచలం వద్ద అంతకంతకూ పెరుగుతూ ఉండటంతో వరద గురించి మాట్లాడుతూ ఎప్పుడు వరద మళ్ళీ వచ్చి ముంచేస్తుందో అని భయం గుప్పెట్లో ఉన్న ప్రజలు అధైర్య పడవద్దు అని వారికి మేము అండగా ఉంటాం అని మన ప్రభుత్వం ద్వారా కూడా వారికి అండగా తగు చర్యలు అధికారులు మరియు మన నాయకులు దృష్టికి తీసుకువెళ్లి సకాలంలో వారికి అన్నీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా ఆయనతో పాటు టిడిపి నాయకులు యడవల్లి భాస్కర్ రావు ,పోడియం అప్పారావు, ఉమ మహేశార్వరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాట్రావులపల్లిలో మహిళలపై జరుగుతున్న నేరాలు అరికట్టేందుకు అవగాహన సదస్సు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : కాట్రావులపల్లి గ్రామంలో జగ్గంపేట సీఐ ఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం డిఎస్పి లతా కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ లతా కుమారి మాట్లాడుతూ సమాజంలో మహిళలు, చిన్నారుల పట్ల జరుగుతున్న అకృత్యాలను అడ్డుకట్ట వేసేందుకు అవగాహన కల్పించారు.అదేవిధంగా మహిళల రక్షణ కోసం వ్యక్తిగతంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు వివరించారు. మహిళలపై, చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన శిక్షలు విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సీఐఎస్ లక్ష్మణరావు, జగ్గంపేట స్టేషన్ సిబ్బంది, అధిక స్థాయిలో మహిళలు పాల్గొన్నారు.

అధికారులలో సమీక్షా సమావేశమైన నిర్వహించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, మేజర్ న్యూస్ : పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎన్.ఆర్.జి.ఈ. ఎస్. అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురువారం రామవరం గ్రామంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రపంచ బ్యాంక్ జల జీవన్ మిషన్కు ఇస్తున్న నిధులను అనపర్తి నియోజకవర్గంలో ఎక్కడ ఎక్కడ వినియోగించాలి అన్న విషయమై అధికారంతో చర్చించారు. నియోజక వర్గంలో ఎక్కడ అవసరమో గుర్తించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో సీసీ రోడ్లు ఏ విధంగా ఉన్నాయి ఎక్కడ ఎక్కడ సీసీ రోడ్లు అవసరం ఉన్నాయి అనే విషయమై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా నిర్వహించారు.

హెల్మెట్ ధరించడం భారం కాదు బాధ్యత

- 12వ అదనపు జిల్లా జడ్జి ఏ.వాసంతి

పిఠాపురం, మేజర్ న్యూస్ : హెల్మెట్ ధరించడం భారం కాదు బాధ్యత అని 12 వాదనపు జిల్లా జడ్జి ఏ వాసంతి అన్నారు.

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో "హెల్మెట్ ధరించడంపై" వన్-కె అవగాహన నడక ర్యాలీ పిఠాపురం జిల్లా కోర్టుల ప్రాంగణము నుండి స్థానిక మెయిన్ రోడ్డు మీదగా చర్చి సెంటర్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో 12వ అదనపు జిల్లా జడ్జి ఏ వాసంతి, సీనియర్ సివిల్ జడ్జి ఏం బాబు, జూనియర్ ప్రిన్సిపల్ జడ్జి ఎం విజయ రామేశ్వరి, న్యాయవాదులు, పోలీస్ శాఖ అధికారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా 12వ అదనపు జిల్లా జడ్జి ఏ వాసంతి మాట్లాడుతూ వాహనదారులు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వాహన రికార్డులు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని, ఇన్సూరెన్స్ ప్రతి ఒక్క వాహనదారుడు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం రాజారావు, ఉపాధ్యక్షులు ఎస్ ఎం ఆలీ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం పొడిగింపు

- సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ 12.07.2024న జీవో యం.యస్ నెం. 82 ను జారీ చేసినట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీం పొడిగింపునకు సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రతిపాదనలు పంపించగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వివరించారు. జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ.2 లక్షల వరకు విలువ చేసే వైద్యసేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో వైద్య సేవలు పొందవచ్చన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపీ సేవలు పొందవచ్చని ఆయన వివరించారు. ఈ పథకానికి డా. నందమూరి తారకరామారావు వైద్య సేవ ట్రస్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తాయని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని డైరెక్టర్ హిమాన్షు శుక్లా ప్రకటనలో స్పష్టం చేశారు.

ఏజెన్సి వాసుల వెతలకు ముగింపు..

- రోడ్డు పనులకై ఆదేశం..

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : దశాబ్ద కాలంగాపునర్నిర్మాణారికి దూరమై ఏలేశ్వరం అడ్డతీగల రహదారికి నూతన ప్రభుత్వంలో చలనం ప్రారంభమైంది.గత ప్రభుత్వంలో అనేక మార్లు హెచ్చరికలు పాదయాత్రలు చేసినా ఫలించని యత్నం అధికారం చేడితేగాని ఫలించలేదు.గురువారం ప్రత్తిపాడు శాశనసభ్యురాలు వరుపుల సత్యప్రభరాజా ఏలేశ్వరం మండలం రమణయ్యపేట వద్ద ఆర్ఆండ్‌బి ప్రధాన రహదారిని పరిశీలించారు.ఈసంధర్భంగా రహధారులు భవనాల శాఖ అధికారులను పిలిపించి రహదారి పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు జారీచేసారు.దశాబ్ద కాలంగా ప్రధన రహదారి పునర్నిర్మాణారికి నోచుకోక ప్రయాణీకులు అనేక అవస్తలు పడ్డారు.వాహన ప్రమాలతో అనేక మంది ప్రాణాలను కోల్పోయారు.రోడ్డంతా గుంతల మయంగా మారండంతో ఏలేశ్వరం గిరిజన ప్రాంతాలను కలిపే రహదారి ప్రయాణం నరకప్రాయంగా మారడంతో గిరిజన గ్రామాలనుండి ఏలేశ్వరానికి ప్రజలు రావడం మానుకున్నారు.దీనితో ఈప్రాంతం వ్యాపారాలు పూర్తిగా కుంటుబడి అనేక అవస్తలు ఎదుర్కొన్నారు.అలాగే మెరుగైన వైద్య సహాయంకోసం వచ్చే వీలు లేక రోగుల ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్దిరోజుల్లోనే ఎంఎల్ఎ సత్యప్రభ చోరవతో ఏజెన్సి వాసుల వెతలకు ముగింపు వచ్చినట్లే.

నటనా రంగానికి పెద్దబాలశిక్ష ఎస్.వి.రంగారావు - డా.అడ్డాల

కాకినాడ, మేజర్ న్యూస్ : ఎస్.వి. రంగారావు వర్ధంతి సంధర్భంగా నాగమల్లితోట వద్ద ఉన్న ఎస్.వి.రంగారావు విగ్రహానికి డా. అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యాన పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా డా. అడ్డాల మాట్లాడుతూ మన చలనచిత్ర రంగంలో ఉన్న ప్రతీ కళాకారునికి నటన లో పెద్దబాలశిక్ష మన ఎస్.వి.రంగారావు అని అన్నారు. దాదాపు మూడు దశాబ్దాలపాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో మూడొందల చిత్రాలకు పైగా నటించారు. రావణుడు, హిరణ్యకశిపుడు, ఘటోత్కచుడు, కంసుడు, కీచకుడు, నరకాసురుడు, మాంత్రికుడు లాంటి ప్రతినాయక పాత్రలలోనే కాక, అనేక సహాయ పాత్రలలో తనదైన ముద్ర వేశారు. పాతాళ భైరవి, మాయాబజార్, నర్తనశాల ఆయన ప్రముఖ పాత్రలు పోషించిన కొన్ని సినిమాలు ఎప్పటికీ కళాఖండాలుగా నిలుస్తాయని తెలిపారు. నర్తనశాలలో ఆయన నటనకు భారత రాష్ట్రపతి బహుమతే కాక ఇండోనేషియా ఫిల్మ్ ఫెస్టివల్ బహుమతి కూడా అందుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన మొదటి చిత్రం ద్వితీయ ఉత్తమ చిత్రంగా, రెండవ చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది బహుమతులు అందుకున్నాయి. విశ్వనట చక్రవర్తి, నట సార్వభౌమ, నటసింహ మొదలైనవి ఆయన బిరుదులు. రంగారావు దర్శకత్వం వహించిన మొదటిచిత్రం చదరంగం ద్వితీయ ఉత్తమ చిత్రంగా నంది అవార్డును, రెండవ చిత్రం బాంధవ్యాలు తొలి ఉత్తమ చిత్రంగా నంది అవార్డును గెలుచుకున్నాయి. నర్తనశాల చిత్రంలో నటనకు ఇండోనేషియా ఫిలిం ఫెస్టివల్లో ఉత్తమ నటుడి అవార్డు, అదే పాత్రకు రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు. 2013 లో భారత సినీ పరిశ్రమ వందేళ్ళ సందర్భంగా విడుదలయిన తపాళాబిళ్ళలలో ఒకటి ఎస్వీ రంగారావు మీద విడుదలయింది. 1974 ఫిబ్రవరిలో హైదరాబాదులో హృద్రోగానికి గురై ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందిన రంగారావు ఆరోగ్యవంతుడై తిరిగి వచ్చారు. వైద్యులు ఆయనకు విశ్రాంతి అవసరమని సూచించినా నటించడం మాత్రం మానలేదు. నటుడిగా ఆయన చివరి చిత్రాలు చక్రవాకం (1974), యశోద కృష్ణ (1975). యశోద కృష్ణ సినిమా చిత్రీకరణ తర్వాత బైపాస్ సర్జరీ కోసం అమెరికా వెళ్ళాలనుకున్నారు. కానీ ఈలోపే 1974 జూలై 18వ తేదీన మద్రాసులో మళ్ళీ గుండెపోటు రావడంతో చికిత్సకు అవకాశం లేకుండానే కన్నుమూశారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఎస్వీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలపై నమోదైన తప్పుడు కేసులను ఎత్తివేయాలి

- హోం మంత్రిని కోరిన "పిల్లి" దంపతులు

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్‌సీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలపై నమోదైన తప్పుడు కేసులను ఎత్తివేసే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని హోంశాఖ మంత్రి అనితను కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులు కోరారు. విజయవాడలోని హోం మంత్రి వంగలపూడి అనిత నివాసంలో అనితతో పిల్లి దంపతులు సమావేశమైయ్యారు.కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఐదేళ్ల కాలంలో కేసులను ఎదుర్కొని ఎంతో మంది పార్టీ కోసం పోరాటం చేశారని పలు గ్రామాల్లో కొంత మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై స్థానిక వైసిపి నాయకులు ఉద్దేశపూర్వకంగా పెట్టిన కేసులను వీలైనంత త్వరగా కేసులు ఎత్తివేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇందుకు సంబంధించి కార్యకర్తలపై నమోదైన కేసుల వివరాలను తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి ఇప్పటికే పంపించడం జరిగిందని పిల్లి దంపతులు తెలిపారు. దీనిపై హోం మంత్రి అనిత సానుకూలంగా స్పందించి కార్యకర్తలపై నమోదైన కేసులను ఎత్తివేసేందుకు తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మైనార్టీ సంక్షేమశాఖా మంత్రి మహమ్మద్ ఫరుఖ్‌ను పిల్లి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులను కలిసినవారిలో పెరికి సాధికార సమితి జిల్లా కన్వీనర్ కొమిరిశెట్టి నరసింగరావు, తెలుగుదేశం పార్టీ అరట్లకట్ట గ్రామ కమిటీ అధ్యక్షులు కంటే సత్యనారాయణ (సత్తిబాబు), రెడ్డి రూపేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

జగన్ పాలనలో విద్యావ్యవస్థ సర్వనాశనం

- ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, మేజర్ న్యూస్ : గత అయిదేళ్ల జగన్ పాలనలో విద్యావ్యవస్థ సర్వనాశనం అయ్యిందని వ్యవస్థను గాడిలో పెట్టడానికి తమ ప్రభుత్వం ముమ్మరంగా శ్రమిస్తుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో జరిగిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని,విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభను పెంపొందించడం కోసం కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ కసరత్తులు చేస్తుందని అందుకోసం ఆ శాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.ఇటీవల ఒక్క వాట్సాప్ మెసేజ్ చూసి జీవో నెంబర్ 225 విడుదల చేయడం వల్ల 25 మంది దివ్యాంగులు ఐఐటి,ఎన్ఐటి,ట్రిపుల్ ఐటీ వంటి సంస్థలలో అవకాశం వచ్చిందని విద్యావ్యవస్థలో మార్పులు అంటే ఈ విధంగా ఉంటాయని గుర్తు చేశారు.విద్యార్థుల పరీక్షలు నిర్వహించెందుకు కేటాయించిన నిధులు సైతం జగన్ ప్రభుత్వం మళ్లించి ఖజానా ఖాళీ చేశారని ఆరోపించారు. తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాటుపడుతుందన్నారు.విద్యార్థుల ప్రతిభను పెంపొందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు సాయశక్తులా కృషి చేస్తామని సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్గన గంగాధర్,సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు,సర్పంచ్ త్సామా బాబు,ఎంపీటీసీ పల్లి శాంతి,ధరణాల రామకృష్ణ,కంఠంశెట్టి శ్రీనివాస్,మండల విద్యాశాఖ అధికారులు ఎమ్.హరి ప్రసాద్, లీలావతి,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ ఉచిత కోచింగ్

జగ్గంపేట, మేజర్ న్యూస్ : నియోజక వర్గంలోని జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలాల్లోని అన్ని గ్రామాల అభ్యర్థులు డీఎస్సీ కోచింగ్ కు అర్హులే. నిన్నటి నుండి అనగా ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉచిత కోచింగ్‌కు అభ్యర్థుల నుంచి అప్లికేషన్లు స్వీకరించ బడుచున్నవి. ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తన ఫౌండేషన్ అనగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా తన నియోజకవర్గంలోని అనేక మంది ఉచిత డీఎస్సీ ఉచిత కోచింగ్ తీసుకుని టీచర్లుగా ఉద్యోగ అవకాశాలు పొందుతారని ఒక గొప్ప కార్యక్రమం తీసుకున్నారు. కార్పొరేట్ స్థాయిలో బెస్ట్ ఫ్యాకల్టీని తీసుకువచ్చి ఉచితంగా నిర్వహించబడుతుంది. ఈ కోచింగ్‌కి హాజరైన అభ్యర్థులందరికీ మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పించబడుతుంది.కాబట్టి ఈ సదవకాశాన్ని జగ్గంపేట నియోజ కవర్గంలో డీఎస్సీకి అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరి ప్రార్థిస్తున్నాం. అప్లికేషన్‌తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజు ఫోటో తీసుకు రావలెను అప్లికేషన్లు తీసుకునే సమయం ఉదయం 10:00 నుండి, సాయంత్రం 4-00 గంటల వరకు అప్లికేషన్ తీసుకునే స్థలంకాపు కళ్యాణమండపం గోకవరం రోడ్డు జగ్గంపేట అప్లికేషన్లు తీసుకునే ఆఖరి రోజు జులై 25వ తేదీ వరకు క్లాసులు ప్రారంభం ఆగస్టు రెండవ తేదీ నుండి రెండు నెలల పాటు ఈ కోచింగ్ నిర్వహించబడును.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
కొత్త కొండబాబు సెల్ నెంబర్ 98481 69790
తోలేటి సూర్యనారాయణ 94903 00606

నన్నయ ఇంచార్జ్ వీసీగా ఆచార్య వై శ్రీనివాసరావు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఇంచార్జ్ వీసీగా ఆచార్య వై శ్రీనివాసరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూనివర్సిటీ జియో సైన్సెస్ విభాగంలో ప్రొఫెసర్ గా, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ డీన్ గా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఆచార్య వై శ్రీనివాసరావును ఇంచార్జ్ వీసీగా నియమిస్తూ ఉన్నత విద్యా శాఖ నుండి ఉత్తర్వులు అందాయి. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆచార్య శ్రీనివాసరావు వీసీగా బాధ్యతలు స్వీకరించారు. తనపై ఉన్న నమ్మకంతో విశ్వవిద్యాలయ ఇన్చార్జ్ విసిగా నియమించిన గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు నాయకులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని తగినట్టుగా విశ్వవిద్యాలయం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం త్రికరణ శుద్ధిగా పనిచేస్తానని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం కాకినాడ తాడేపల్లిగూడెం ప్రాంగణాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల ప్రతినిధులు అధ్యాపకుల సమిష్టి కృషితో విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు.

తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్, డ్రైవర్లకు విజ్ఞప్తి

- ఏడు ఇసుక నిలవ స్టాక్ పాయింట్ల నుంచి ఇసుక లోడింగ్ మరియు రవాణా చేయుట చట్ట రీత్యా నేరం

- జిల్లా మైన్స్ & భూగర్భ అధికారి ఎమ్. సుబ్రహ్మణ్యం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లాలోని ఏడు ఇసుక నిలువల డిపో నందు వర్షా కాలం నిమిత్తం ఇసుక నిలువ ఉంచడం అయినదని జిల్లా గనులు మరియు భూగర్భ అధికారి ఎమ్. సుబ్రహ్మణ్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు ఏడు ఇసుక నిలువల స్టాక్ పాయింట్ నుండి ఎవరైనా ఇసుక లోడింగ్ మరియు రవాణా చేయుట చట్ట రీత్యా నేరం మరియు రవాణా చేసినచో చట్ట పరమైన చర్యలకు అర్హులని తెలియజేయడమైనది. తదుపరి ఈ విషయమును తెలిసిన స్థానిక లారీ ఓనర్స్ మరియు డ్రైవర్లకు తెలియపరచ వలసినదిగా కోరడమైనది.

అధిక వర్షాలు నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- వరదలు వచ్చే అవకాశం నేపథ్యంలో అత్యవసర సేవలకై సన్నద్ధంగా ఉండాలి
- మండల ప్రత్యేక అధికారులు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి
- సీజనల్ వ్యాధుల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి
- క్షేత్ర స్థాయిలో బలహీనంగా ఉన్న బండ్‌లని గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలి
- అత్యవసర మందులు, నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉంచాలి
- పునరావాస కేంద్రాలను సన్నద్ధంగా ఉంచుకోవాలి,
- పరిస్థితులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పన ఉండాలి
- జిల్లా, డివిజన్ స్థాయి 24/7 కంట్రోల్ రూంలు ఏర్పాటు
- పరిస్థితి సాధారణ స్థితికి వొచ్చే వరకు సెలవులు రద్దు
- జిల్లాల వారీగా పరిస్థితులపై ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర విపత్తుల నిర్వహణా సంస్థ హెచ్చరికలు, రానున్న మూడు నాలుగు రోజుల్లో భారీ వర్షాలు వలన గోదావరి నదికి వరదలు సంభవించే అవకాశం దృష్ట్యా పరిస్థితులను ఎదుర్కునేందుకు సమన్వయ శాఖల అధికారులు సర్వసన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరం గోదావరీ నదికి వరదలు.. ముందస్తు భద్రత ఏర్పాట్లు పై కలెక్టర్ పి.. ప్రశాంతి జిల్లా, డివిజన్, మండల గ్రామస్థాయి అధికారులతో వీడియో/జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రస్తుతం వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ప్రతి శాఖా వారికీ నిర్దేశించిన ప్రోటోకాల్ మేరకు ముందస్తు కార్యచరణ తో సంసిద్ధంగా ఉండాలన్నారు. గోదావరీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది పర్యటించి బలహీనంగా ఉన్న గట్లు గుర్తించి, వాటిని ఇరిగేషన్ అధికారులదృష్టికి తీసుకునివెళ్లి రక్షణచర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్, ఆర్అండ్బి రహదారు లను, బలహీనంగా ఉన్న కాజ్ వేలు, పాత వంతెనలు, లోతట్టు ప్రదేశాలను, ముంపు కు గురి అయ్యే ప్రదేశాలను గుర్తించి, పరిశీలించి తగిన పనులు చేపట్టడం, పోలీసు వారి సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి హెల్త్ ప్రోటోకాల్ మేరకు హెల్త్ క్యాంపు లను నిర్వహించాలని, అవసరమైతే గ్రామ స్థాయిలో మెడికల్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. స్నేక్ బైట్ కి చెందిన మందులు, కుక్క కాటు మందులు ఇతరత్రా మందులు అందుబాటులొ ఉంచాలన్నారు. జిల్లా, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసినట్లు బొమ్మూరు కలెక్టరేట్ 8977935609 , రాజమండ్రీ ఆర్డీవో కార్యాలయం 0883 2442344 , కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయం 08812 231488 నెంబర్ల 24 / 7 మూడు షిఫ్టుల్లో సిబ్బంది అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. విద్యుత్తు ఫిర్యాదుల కేంద్రా కంట్రోల్ రూం నెంబర్ 1902 కు విద్యుత్ సమస్యలు పై ఫిర్యాదులు చెయ్యవచ్చు అని తెలిపారు. పంచాయతీ అధికారులు శానిటేషన్ పై తగిన జాగ్రత్తలు చేపట్టాలి, ఆర్ డబ్ల్యూ ఎస్ , మున్సిపాలిటీలు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొవ్వూరు, సీతానగరం, రాజమండ్రి రూరల్ అర్బన్ ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న లంక గ్రామాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,హెచ్చరికను దృష్టిలో పెట్టుకొని పునరావాస కేంద్రాలకు తరలించే విధానంలో సన్నద్ధంగా ఉండడం, ప్రజలకి అవగాహన కల్పించాలన్నారు. పునరావాస కేంద్రాలుగా గుర్తించి భవనాలు తనిఖీచేయాలన్నారు పాత భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్న తరగతి విద్యార్థులను పక్క భవనాల్లో క్లాసులు నిర్వహించాలనీ డిఈ వో ఆమేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని శానిటేషన్, బ్లీచింగ్ విషయంలో , స్ప్రే లు వెదజల్లే ఏర్పాట్లు చేయాలన్నారు. సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరభ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ల తో భారీ వర్షాలు నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, కలెక్టర్ పి. ప్రశాంతి, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ కే. దినేష్ కుమార్, డిఆర్వో జి. నరసింహులు, ఎస్ ఈ ఇరిగేషన్ జి. శ్రీనివాస రావు, డిఎమ్ హెచ్‌వో దా కె. వేంకటేశ్వర రావు, జిల్లా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారి డి.బాల శంకర రావు, రూరల్ తహసీల్దార్ వైవికె అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

దూసరపాములో 95 మందికి వైద్య సేవలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని దూసర పాము గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో 95 మందికి వైద్య పరీక్షలు చేశారు.రాజవొమ్మంగి పిహెచ్సి వైద్యాధికారి సుష్మ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి రమాబాయి, ఏఎన్ఎం సుజాత, 104 డీఈఓ శ్రీనివాస్ పైలెట్ కనకరాజు వైద్య సేవలు అందించగా అంగన్వాడీ కార్యకర్త, ఆశా వర్కర్ ఉన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామం కెనాల్ రోడ్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జి మేడ పాడు గ్రామానికి చెందిన గోనుపూడి రాజు మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం సామర్లకోట వైపు నుండి జీ మేడపాడు గ్రామం భార్య, చెల్లెలితో కలిసి రాజు అనే వ్యక్తి స్కూటీపై ప్రయాణిస్తుండగా వెనక నుండి వస్తున్న లారీ బలంగా ఢీకొట్టడంతో రాజు మృతి చెందాడు. తన భార్య, చెల్లెలు ప్రమాధంలో తీవ్ర గాయాలు పాలవగా వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం పై కేసు నమోదుచేసి సామర్లకోట పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

కార్యకర్తల సంక్షేమమే జనసేన లక్ష్యం

- జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్: జనసేన కార్యకర్తలకు అండగా ఉండేందుకు సభ్యత్వ నమోదు ప్రారంభించడం జరిగిందని, అలాగే కార్యకర్తల సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యమని కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు మరియు పెద్దాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు) పేర్కొన్నారు. గురువారం పెద్దాపురం పట్టణంలో స్థానిక జనసేన కార్యలయం నందు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ చేస్తుందని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన జనసేన కార్యకర్తలకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం, గాయపడిన వార్కి రూ.50వేలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్దాపురం పట్టణ జనసేన అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, కొప్పిరెడ్డి నాగబాబు, పిట్టా జానకిరామారావు, సరోజా వాసు, కఠారి శ్రీనివాసరావు, వంగలపూడి సతీష్, బర్రే నూకరాజు స్వామి, నున్న భాస్కరరావు, శాఖా సత్యనారాయణమూర్తి, పెంకే వెంకటలక్ష్మీ, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అప్పా ఆవిర్భావ దినోత్సవం

పిఠాపురం, మేజర్ న్యూస్ : అప్పా ఆవిర్భావ దినోత్సవం పిఠాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఘనంగా జరిగింది. అప్పా అధ్యక్షులు పిల్లా చంద్రం మాట్లాడుతూ... అసోసియేషన్ ఏర్పడి ఏడో సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా, పేద విద్యార్థిని విద్యార్థులకు మెరిట్ గుర్తించి ఈరోజు పిఠాపురం గురుకుల పాఠశాలలో చదువుకొనుచున్న ఏలేటి అనూష ఎంపీసీ, ఆ కుమార్తె అఖిల బైపిసి, నిండు సౌమ్య, పదో తరగతి, పెదపాటి దివ్యశ్రీ, పదవ తరగతి, కొమరపు రోజశ్రీ, తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున 5 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. జీవో నెంబర్ 117 రద్దు చేయాలని ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని, ప్రభుత్వ పాఠశాలల లో,గురుకుల పాఠశాలలలో ,సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో, సన్న బియ్యంతో భోజనం పెట్టాలని, గురుకుల డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని, కాస్మటిక్ చార్జీలు అమలు చేయాలని, రెగ్యులర్ టీచర్స్, రెగ్యులర్ ప్రిన్సిపాల్, రెగ్యులర్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్స్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే గ్యాస్ ను డైరెక్టుగా పాఠశాలలకు, అందించాలని, గ్యాస్ బకాయిలు, కూరగాయల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, పార్ట్ టైం, టీచర్లను మెరిట్ ద్వారా, రెగ్యులర్ చేయాలని, పాఠశాలలలో పనిచేస్తున్న వర్కర్స్ ను ఆప్కోస్లో నమోదు చేయాలని, వర్కర్స్ పాత బకాయిలు చెల్లించాలని, వర్కర్స్ యొక్క జీతాలు వర్కర్స్ ఖాతాలోనే ప్రభుత్వం నేరుగా,జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పూర్వపు గురుకుల పాఠశాల విద్యార్థి ప్రస్తుత టీచర్ పిల్లా వెలుగు జ్యోతి. రాష్ట్ర కమిటీ సభ్యులు దొండపాటి విజయసాగర్, రేవు సురేష్ బాబు, సుధీర్, పశ్చిమల్ల శ్రీను, వాస సత్తిబాబు, మచ్చర్ల శ్రీనివాస్, తాటిపర్తి సత్యనారాయణ బొల్లం రాజు,ప్రిన్సిపాల్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వంతో కుటుంబానికి భరోసా

- జిల్లా అధ్యక్షులు బాబు

సామర్లకోట, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జనసేన పార్టీలో సభ్యత్వం పొందటం ద్వారా కుటుంబాలకు భరోసా లభిస్తుందని, దానికి గానూ ఆసక్తిగల ప్రజలంతా జనసేన సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలని జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. సామర్లకోట పట్టణంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం జిల్లా అధ్యక్షులు బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ సభ్యత్వ నమోదు చేసుకుంటే భీమా వసతి కలుగుతుందన్నారు. సభ్యత్వం పొందిన వారు ప్రమాదవుశాత్తు మృతిచెందితే రూ. 5లక్షలు, ప్రమాదం జరిగి ఆసుపత్రి పాలైతే రూ. 50వేలు భీమా వస్తుందన్నారు. కాగా పెద్దాపురం నియోజకవర్గం లో 15వేలు సభ్యత్వాలు లక్ష్యంగా తాము ముందుకేళుతున్నట్టు చెప్పారు. అలాగే కాకినాడ నియోజక వర్గంలో పెద్దఎత్తున సభ్యత్వ నమోదుకు తమపార్టీ వాలంటీర్ల ద్వారా నమోదు ప్రక్రియ ప్రారంభించినట్టు చెప్పారు. అలాగే అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయించిన వాలంటీర్లకు పారితోషకాలు అందించ నున్నట్టు బాబు చెప్పారు.

కాగా ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దాపురం అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, సామర్లకోట పట్టణ అధ్యక్షులు సరోజ వాసు, 20 వార్డు కౌన్సిలర్ ఒబిలిశెట్టి గణేష్,గౌరవ అధ్యక్షులు కటరీ శ్రీను, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పిట్టా జానకి రామారావు, నియోజకవర్గ సమన్వయకర్త మంచెం సాయిబాబు, పెంకే వెంకటలక్ష్మి, మరిడమ్మ దేవస్థాన కమిటీ మెంబెర్స్ త్రిపరగిరి చంద్రముఖీ, సక్కు, కోప్పిరెడ్డి నాగబాబు, నున్న భాస్కరరావు, అత్తిలి కృష్ణ, బర్రె స్వామి, మలిరెడ్డి బుచ్చిరాజు, బెందులూరి స్వామి, సత్య, అల్లం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు రోడ్డెక్కిన ఈ- ఆటోలు

- శానిటేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మూలకు చేరిన ఆటోలు

- కమిషనర్ కనకారావు చొరవతో చెత్త సేకరణకు సిద్ధం

పిఠాపురం, మేజర్న్యూస్ : పిఠాపురం మున్సిపల్ పారిశుద్ధ్య విభాగపు అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత కొద్ది నెలలుగా మూలకు చేరిన ఈ-ఆటోలు ఎట్టకేలకు కమిషనర్ కనకారావు చొరవతో ఎట్టకేలకు రోడ్డెక్కాయి. మనుగడలోకి వచ్చిన ఏడు ఆటోలను ఎన్. కనకారావు ప్రారంభించారు. నీ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. పిఠాపురం పురపాలక సంఘం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, విజయవాడ వారి నుండి 8 ఇ-ఆటోలు జూన్ 2023న తీసుకొనిరావడం జరిగినదని, సెప్టెంబర్-2023 వరకు మూడు నెలలు పురపాలక సంఘములో గల వివిధ వార్డులలో ఇంటింటికి తడి పొడి చెత్తను సేకరించుట జరిగినదని, తదుపరి8 ఇ-ఆటోలు మరమ్మత్తులకు గురి అగుటవలన15జులై2024వరకు మనుగడలోనికి రాలేనికారణముగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, విజయవాడ వారితో మాట్లాడి వెంటనే ఇ-ఆటోలను మనుగడలోనికి తీసుకొనిరావాలని డిప్యూటీ సి.యం. వారి సూచనలతో విజయవాడలో జరిగిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సంబంధిచి పిఠాపురం పురపాలక సంఘం నుండి 20 మందిని స్వచ్ఛందగా పిలుపునిచ్చి ట్రైనింగ్ ప్రోగ్రాం ఇవ్వడం జరిగినదని పేర్కొన్నారు. ఖచ్చితంగా 8 ఇ-ఆటోల ద్వారా తడి-పొడి చెత్త సేకరణకొరకు 8 ఇ-ఆటోలను మనుగడలోనికి తీసుకొని రావాలని తక్షణమే రావాలని కోరగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, విజయవాడ వారు స్పందించి 8 ఇ-ఆటోలకు 7 ఇ-ఆటోలు మనుగడలోనికి తీసుకురావడం జరిగిందని, 1 ఆటో 10 రోజులలోగా మనుగడలోనికి తీసుకొని వస్తామని తెలిపారు.18 జులై 2024న మనుగడలోనికి వచ్చిన 7 ఇ-ఆటోలు వార్డు శానిటేషన్ & ఎన్విరాన్మెంట్ సెక్రెట రీలు పారిశుధ్య కార్మికులతో ప్రతి ఇంటికి డోర్‌టుడోర్ తడిపొడి చెత్త 100% శాతం ఇంప్లిమెంట్ అయ్యే విధముగా చూడాలని కమీషనర్ ఆదేశించారు.

- చెత్త పన్ను వసూలు పై ఎటువంటి ఆదేశాలు లేవు

తడి-పొడి చెత్త సేకరణకొరకు ప్రతి ఇంటికి 100/-లు వసూలు చేస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలలో యధార్థత లేదని, ఇ-ఆటొలు వచ్చిన దగ్గరనుండి ఇప్పటివరకు రెసిడెన్షియల్& కమర్షియల్ వారి నుండి ఏవిధమైన ఛార్జీలు వసూలు చేసి యుండలేదని భవిష్యత్తులో వసూలు చేయుటకు ప్రభుత్వం నుండి ఏవిధమైన ఉత్తర్వులు వచ్చియుండలేదని,ప్రతి ఇంటికి పారిశుధ్య కార్మికులు వచ్చినపుడు ప్రజలు సహకరించి మీ ఇంటి వద్ద తడి-పొడి చెత్తను వేరు వేరుగా ఇచ్చి సహకరించవలసిందిగా కోరుచున్నామన్నారు.

ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించవచ్చు

- డీఎం&హెచ్ఓ డా.కె.వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలను సకాలంలో గుర్తించి చికిత్స అందించడం ద్వారా వారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తునుఅందించవచ్చుని డీఎం&హెచ్ఓ డా.కె.వెంకటేశ్వరరావు తెలిపారు. కమిషనర్ వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు గురువారం స్థానిక ఇన్నిస్పేట యుపిహెచ్‌సిలో జిల్లా వైద్యాధికారులు స్టాఫ్ నర్సులకు మూడు రోజుల నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్యుపరమైన వైకల్యాలు, నెలలు నిండక ముందే పుట్టే పిల్లలు, మెల్లకన్ను, గ్రహణం మొర్రి, వంకర పాదాలు, కంటి శుక్లాలు, వినికిడి లోపం, గుండె సంబంధిత సమస్యలు మొదలగు వ్యాధులను గుర్తించి సత్వర చికిత్స అందించాలన్నారు.

- రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం..జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా.హరిచంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకోవడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితులను గుర్తించి వైకల్యాలు, లోపాలు, బాల్యానికి సంబంధించిన వ్యాధులను అరికట్టడం జరుగుతుందన్నారుఆర్.బి.ఎస్.కె కార్యక్రమం క్రింద 0-18 సంవత్సరాల వయస్సు పిల్లలకు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారన్నారు. చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. ప్రశాంత్ ఎల్.సి.డి ప్రొజెక్టర్ ద్వారా పిల్లల్లో ఎక్కువగా పుట్టుకతో వచ్చే జన్యుపరమైన లోపాల గురించి మరియు వాటిని నివారించడం మరియు సత్వర చికిత్స గురించి వివరించారు. పిల్లలకు ఉచితంగా ఫిజియోతెరపీ, ఇతర శస్త్ర చికిత్సలు సత్వర చికిత్స కేంద్రం ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం&హెచ్ఓ డా.సంధ్య,పిల్లల వైద్య నిపుణులు డా. ప్రశాంత్ , డా.వాసవి,జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. హరిచంద్ర వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

- ఏ సమస్య తలెత్తినా మా దృష్టికి తీసుకురండి

- ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వద్దు - ప్రజలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన

రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ : రాబోయే మూడు రోజులు కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించడం జరిగిందని, అందువల్ల చాలా అప్రమత్తంగా ఉండాలని నగర ప్రజలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రాబోయే మూడు రోజులలో కురవనున్న వర్షాల విషయమై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై గురువారం నగర పాలక సంస్థ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులతో సిటీ శాసనసభ్యులకు ఆదిరెడ్డి వాసు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ,పనులు జరుగుతున్నాయని, వాటి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. పనులు జరిగే ప్రాంతాల్లో ప్రమాదకరం అనిపిస్తే ప్రజలకు తెలిసేలా హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచించామన్నారు. చాలా ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న మేజర్ డ్రైన్లపై శ్లాబ్‌లు వేయాలని అధికారులకు సూచించామన్నారు. గత పాలకుల నిర్వాకం వల్ల డ్రైనేజీలు రోడ్డుకు సమాంతరంగా ఉండడం అంతే సమాంతరంగా వర్షపు నీరు రోడ్లపై కూడా ప్రవహిస్తుండడంతో ప్రజలు ప్రమాదాల బారిపడే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో ఇంజనీరింగ్ విభాగం వారు తగిన చర్యలు చేపట్టాలని సూచించామని, అలాగే ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో పాటి చిన్న వర్షాలకే నగరం మొత్తం నీట మునిగేదని, ప్రస్తుతం ఆ పరిస్థితులు కనిపించడం లేదన్నారు. గత నెల రోజులుగా డ్రైనేజీల్లో పూడికలు తీయించడం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు తాము తీసుకున్న చర్యలే కారణమన్నారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించామన్నారు. డయేరియా ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. డయేరియా ప్రభలకుండా నియంత్రణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో డయేరియా వలన ప్రజల ఆరోగ్యం క్షీణించడం మనం గమనిస్తున్నామన్నాసారు. ఇది గమనించి రాజమండ్రి నగరంలో ముందుగానే అప్రమత్తమై డయేరియా కేసులు నమోదు కాకుండా కార్యాచరణతో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యం తెలుసుకోవడం వారికి తగు జాగ్రత్తలు సూచనలు అందించడంతోపాటు జింక్, ఓఆర్ఎస్ మందులు అందించడం జరుగుతుందన్నారు. డయేరియా నియంత్రణకు ప్రతి ఒక్కరూ కాచ్చి చల్లార్చిన నీటిని త్రాగాలని, మరి ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు చిన్నపిల్లలు చేతులు శుభ్రంగా కడుక్కోవడం పరిశుభ్రమైన ప్రాంతంలో ఉండే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరంగా తీర్చిదిద్దేందుకు ఎన్డీఏ కూటమి కృషి చేస్తుందని ఆ దిశగా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. నగరంలో ఎక్కడ మురుగునీరు నిలవ లేకుండా మెరుగైన శానిటేషన్ చేస్తున్నామన్నారు. నగర ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా నిరంతరం ప్రజలతో మేమేకమై పనిచేయడం జరుగుతుందన్నారు.

దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : భూములు ఆన్‌లైన్‌లో నమోదు, సబ్ డివిజన్ నిమిత్తం ప్రజల నుంచి అందిన దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అన్ని మండల సర్వేయర్‌లతో జేసీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు నమోదు నిమిత్తం ఆన్ లైన్, వివిధ మండల డివిజన్ కార్యాలయంలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి తప్పనిసరిగా గడువులోపు పరిష్కరించాలన్నారు. న